VISALAANDHRA, VIJAYAWADA, PHONE: No 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. 193

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ * 10 నవంబరు 1959 * మంగళవారం [సంచిక 211

గత సంవత్సరం ప్రణాళిక వ్యయం

హైద్రాబాద్, నవంబరు 9

ద్వితీయ ప్రణాళికక్రింద గత సంవత్సరం ఆంధ్రకు కేటాయించిన మొత్తాలగురించి చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధివర్గం ఒకటి 19 వ తేదీన ఢిల్లీ వెళ్ళనున్నది. ద్వితీయ ప్రణాళిక మొత్తం కేటాయింపు రు. 175 కోట్లకు గత సంవత్సరం ఇ కా రు. 43 కోట్లు వరకు ఖర్చుచేయవలసిఉంది. (వి. వి.)

ఆంధ్ర - మైసూరు ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం

హైద్రాబాద్, నవంబరు 9

అప్పులు-ఆస్తుల విభజనకు సంబంధించి కొన్ని సమస్యల పరిష్కారానికి ఆంధ్ర-మైసూరు ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం నేడు బెంగుళూరులో ప్రారంభమైంది. సమావేశం మూడురోజులు జరుగుతుంది. (వి. వి.)

'భారత-చైనాలవివాదపరిష్కారానికి శాయశక్తులాతోడ్పడతాను'

మాస్కో విందులో భారతీయ విలేఖరితో మాట్లాడుతూ క్రుశ్చేవ్ వాగ్దానం

యావదాంధ్రకూ ఒకే రైల్వే మండలం

ప్రజల కోర్కె త్వరలో నెరవేరుతుందని శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం

హైద్రాబాద్, నవంబరు 8

ఆంధ్ర ప్రాంతం ఈనాడు వివిధ రైల్వే మండలాల క్రింద విడదీయబడి వుందనీ, ఈ ప్రాంతాలన్నింటిని ఒకే ప్రత్యేక రైల్వేమండలంగా ఏర్పరచడం అవసరమనీ, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడన్నారు. ఆంధ్రప్రజల కోర్కె త్వరలో నెరవేరగలదని కూడా ఆయనఅన్నారు.

తంతి తపాలా పనివారల ఆటల పోటీల సందర్భంలో మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డిగారు ఇంకా యిలా అన్నారు:

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతాలు దక్షిణరైల్వే, కేంద్ర రైల్వే, తూర్పు రైల్వే మండలాలలో విడదీయబడి ఉన్నాయి. ఫలానాజిల్లా, లేకఫలానా జిల్లా ప్రాంతాలు ఏ మండలానికిచెందాయో తెలుసుకోవడం కష్టం. అందుచేత పరిపాలనా నిర్వహణ విషయాలు వచ్చేసరికి చాలా చిక్కులు ఏర్పడుతున్నాయి. కనుక యావత్తు రాష్ట్రానికి వర్తించే ఒకేరైల్వేమండలం నిర్మాణంచేయడం మంచిది. భారత దేశంలో ఆంధ్రప్రదేశే మూడవ పెద్దరాష్ట్రం అవడంవలన ఒకేతంతితపాలా మండలం క్రిందకు తీసుకు రావడం, అదే విధంగా ఒకే రైల్వేమండలం క్రిందకు తీసుకు రావడం చాలా సౌకర్యంగా ఉంటుంది.

కమ్యూనిస్టుపార్టీలో చేరడానికి కాంగ్రెసు నాయకుల దరఖాస్తు

హైదరాబాదు, నవంబరు 8

నల్లగొండజిల్లా ఘంటలమల్లేపల్లి మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. నారాయణరెడ్డి కాంగ్రెసు అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెసునుంచి రాజీనామా నిచ్చారు.

వీరిప్పుడు కమ్యూనిస్టుపార్టీలో సభ్యత్వం కోరుతూ దరఖాస్తు పెట్టుకొన్నారు.

నల్లగొండ జిల్లాలోని చింతపల్లి బ్లాక్ పంచాయతి సమితికి అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఇదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లానుంచి ఇంకో వార్త వచ్చింది

పన్నెండేళ్లుగా కాంగ్రెసులో నున్న ప్రముఖ కాంగ్రెసునాయకుడు, ఒకప్పుడు కొల్లాపురం కాంగ్రెసు కార్యదర్శి అయిన శ్రీ వి. కృష్ణారెడ్డికూడ కాంగ్రెసుకు రాజీనామా నిచ్చారు.

వీరిటీవలనే కమ్యూనిస్టుపార్టీ సహాయంతో కొల్లాపురం పంచాయతి సమితికి అధ్యక్షులుగా ఎన్నికైనారు.

వీరొక ప్రకటనచేస్తూ తాను స్వతంత్రంగా నేనుండి ప్రజాసేవ చేయ నిర్ణయించుకొన్నానని తెలిపారు.

భారత వైద్య డిగ్రీలు

ఇతరదేశాలతో గుర్తింపు విషయమై సంబంధాలు

న్యూఢిల్లీ, నవంబరు 8

వైద్యంలో ఉత్తీర్ణులైనవారి కిచ్చే డిగ్రీల విషయంలో సరాసరి ఇచ్చిపుచ్చుకొనే సంబంధాలు పెట్టుకొని, కొన్ని ప్రమాణాలు ప్రాతిపదికగా అందరూ ఆ డిగ్రీలను గుర్తించే విషయాన్ని పరిశీలించడానికి కామన్వెల్తు దేశాల మహాసభ ఒకటి జరపడం అవసరమని నేడిక్కడ ఆరంభమైన భారత వైద్యసంఘ సమావేశంలో అధ్యక్షుడు డా సి. ఎస్. పటేల్ చెప్పారు.

వైద్యశాస్త్రానికి అడ్డుగోడలంటూ ఏవీ లేవనీ, రాజకీయ, భౌగోళిక హద్దులంటూ ఏవీలేవనీ, ఇలాంటి కామన్వెల్తు దేశాల మహాసభ మొదట జరిగితే ఆ తర్వాత ఇతర అన్నిదేశాలతో కూడిన ఒక పెద్ద మహాసభనే జరుపుకోడానికి తోడ్పడుతుందని అన్నారు.

ఇలాంటి కార్యక్రమంవల్ల అన్నిదేశాల కృషి సమన్వయం కావడమేగాక వైద్యపరిశోధన, వైద్యవిద్య, వైద్యవృత్తులను పెంపొందించడానికి దోహదం కలుగుతుందన్నారు.

వైద్య విద్యలో ఉత్తీర్ణులైన వారికిచ్చే డిగ్రీలను గుర్తించే విషయంలో వివిధ దేశాలమధ్య ఇచ్చి పుచ్చుకొనే సంబంధాలు అవసరమనీ, మన అనుభవంలో సరాసరి గుర్తింపుగాక పరోక్షంగా గుర్తించే పద్ధతివల్ల భారతీయ డిగ్రీలు విదేశాల్లో గుర్తింపబడడం విఫలమయిందనీ తెలిపారు ఈ సందర్భంలో ఇంగ్లండులోని జనరల్ మెడికల్ కౌన్సిల్ వారిచేత భారతీయ డిగ్రీలను గుర్తింపజేయడంలో వచ్చే ఇబ్బందులను ఉదాహరణగా వివరించారు.

బి రాస కార్యదర్శి హామర్ షెల్డ్ మంగళవారం లావోస్‌కు బయలుదేరుతున్నారు. ఆయన అక్కడ పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి వెళ్ళుతున్నారనీ, వారాంతానికి న్యూయార్కుకు తిరిగి వస్తారనీ ప్రకటించారు.

సరిహద్దు తగాదాలో సైనిక వ్యూహానికి సంబంధించిన ప్రాధాన్యమేమీ లేదని వెల్లడి

మాస్కో, నవంబరు 8

భారత - చైనా సరిహద్దు వివాదాలకి పరిష్కార మార్గాన్ని కనుగొనడంలో తన శాయశక్తులా కృషిచేస్తానని సోవియట్ ప్రధాని నికిటా క్రుశ్చేవ్ నిన్నరాత్రి సోవియట్ విప్లవ 42 వ వార్షికోత్సవ సందర్భంలో జరిగిన విందులో భారతీయ విలేఖరి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్రధాని క్రుశ్చేవ్ చాల ఉత్సాహంగా వున్నారు విరామసమయంలో నృత్య ప్రదర్శన జరుగుతున్నప్పుడు భారతీయ విలేఖరితో మాట్లాడుతూ క్రుశ్చేవ్ పై విధంగా చెప్పారు. విందు క్రెమ్లిన్ భవనంలో జరిగింది. రెండువేల మంది అతిథులు హాజరైనారు.

క్రుశ్చేవ్ తదితర విదేశ విలేఖరులతో కూడ ముచ్చటించారు. సరిహద్దు వివాదంగూర్చి ఒక విలేఖరి ప్రశ్నించగా, "లడక్ వద్ద ఇటీవల ఘటనలు జరిగిన ప్రాంతంలో జనమెవరూ నివసించడంలేద"న్నారు.

భారత-చైనా సరిహద్దులకు సంబంధించినంతవరకూ సైనిక వ్యూహానికి చెందిన ప్రత్యేక ప్రాముఖ్యమేమైనా వుందాఅన్న ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ అభిప్రాయంతో తానేకభవిందనని క్రుశ్చేవ్ అన్నారు

క్రుశ్చేవ్ యింకా యిలాఅన్నారు: ఆధునిక ఆయుధాలున్న ఈ రోజుల్లో, అటువంటి వ్యూహానికి సంబంధించిన ప్రాముఖ్యమంటూ ఏమి వుంటుంది? సేనాధిపతి తలచుకుంటే ఎటువంటి ప్రత్యేక పరిస్థితికైనా వ్యూహం పన్నగలడు. అందుచేత ఈ వ్యూహప్రాముఖ్యాన్ని గూర్చిన సేనాధిపతుల అంచనాలకు నేనేమీ విలువ యివ్వను" అన్నారు.

విందుకు హాజరైనవారిలో 24 గురు సోవియట్ సైన్యాధిపతులు కూడా (మార్షల్స్) వున్నారు.

సైనిక విన్యాసాల్లో ప్రదర్శింపబడిన ఆయుధాలన్నీ పాతబడిపోయాయనే విషయాన్ని ఈ విందు ప్రసంగంలో క్రుశ్చేవ్ నొక్కి చెప్పారు. "అలాంటి పాతసరకును ఎన్నటికీ ఉపయోగించము" అన్నారు. "ఆయుధ విసర్జనవైపు ఒక ఒడంబడిక చేసుకోవలసిన అవసరమున్నది"అని అన్నారు.

ప్రపంచంలో సుస్థిరశాంతి ఏర్పడే అవకాశాలను గురించి ప్రశ్నించగా "పరిస్థితి ఇప్పుడు మెరుగుగా వుంది. అమెరికావారు మమ్మల్ని అర్థంచేసుకొంటున్నారు." అని అన్నారు.

'చైనామ్యాపుగొడవ పట్టించుకోము'

పాకిస్తాన్ విదేశాంగమంత్రి

గిల్గిట్, హున్జాలోయ చైనాలో భాగంగా చూపుతున్న చైనా వారి మ్యాపుల గొడవ తాము పట్టించుకోమని, ఇంతకూ, చైనా వారు పాకిస్తాన్‌లోని ఏ భూభాగం కూడ తమకు రావలని కోరలేదని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ మంజూర్ ఖాదర్ అన్నట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

మ్యాపులో పాకిస్తాన్ భూభాగం చైనా ప్రాంతంగా చూపినంత మాత్రాన తాము చైనా ప్రభుత్వంతో ఈ సమస్యను చర్చించ నవసరం లేదన్నారు.

కేరళ కమ్యూనిస్టు వ్యతిరేక కూటమిలో మరొక గండి

సోషలిస్టుపార్టీ నిర్ణయం

ఎర్నాకుళం, నవంబరు 8

వచ్చే ఎన్నికల్లో కేరళ శాసనసభకు కనీసం ఎనిమిది నియోజకవర్గాల్లోనైనా స్వతంత్రంగా అభ్యర్థులను నిలబెట్టాలని కేరళ సోషలిస్టు పార్టీ (లోహియావర్గం) నిశ్చయించింది.

సోషలిస్టుపార్టీ కేరళకమిటీ, పార్లమెంటరీ సోషలిస్టుపార్టీల సంయుక్త సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోబడింది.

కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి జరిగిన ఆందోళనలో కేరళలో సోషలిస్టుపార్టీ పాల్గొన్న విషయం పాఠకులకు విదితమే.

పోటీచేసే నియోజకవర్గాల పేర్లు, అభ్యర్థుల పేర్లు వచ్చే నెలలో ప్రకటిస్తామని పార్టీ అధ్యక్షుడైన పాల్ బి కురిన్ తెలిపారు.

పార్టీ ఎన్నికల ప్రణాళికను తయారు చేసేందుకు నలుగురు సభ్యులతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించారు.

'అమెరికా సామ్రాజ్యవాదులపట్ల అప్రమత్తత తగదు'

చైనా కార్యకర్తల సమావేశం సూచిక

పెకింగ్, నవంబరు 8

అమెరికా సామ్రాజ్య వాదులు చైనా భూభాగాన్ని ఇంకా ఆక్రమించుకొనేవున్నారనీ, అందువల్ల ఒక్క క్షణ కాలం కూడా ఏమరుపాటు తగదనీ, ఇక్కడ సమావేశమయిన 6500 మంది చైనా కార్యకర్తల సమావేశం చైనా సైన్యానికొక సందేశం పంపింది.

సమావేశంలో పాల్గొనేందుకై చైనా సలుమూలలనుండి ప్రతినిధులు వచ్చారు. 15 రోజులుగా జరుగుతున్న ఈ సమావేశం నేడు పూర్తి అయింది. సమావేశంలో నేడు చైనా ప్రధాని చౌఎన్‌లై, ఉపాధ్యక్షుడు టుంగ్-ఏ-ఉ, ఇతర చైనా నాయకులుపాల్గొన్నారు.

దేశసరిహద్దులనుధైర్యసాహసాలతో రక్షిస్తున్నందుకు సైన్యాన్ని అభినందించారు.

"అమెరికా సామ్రాజ్యవాదులు, తైవాన్, క్యుమాట్, మట్సూదీవులను ఇంకా ఆక్రమించుకొనే వున్నార"ని కూడా ఇందులో పేర్కొన్నారు

పరిశ్రమ, రవాణా, తంతి తపాలా, ఆర్థిక, వ్యాపార రంగాలలో పని చేస్తున్న అనేక ప్రముఖ కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

చైనా కమ్యూనిస్టుపార్టీకి మావో సె-టుంగ్‌కు, క్వోతు సోదరులకు అభివాదాలు తెల్పుతూ మరికొన్ని ఆర్మానాలు ఆమోదించారు

పర్వతారోహకుల జట్టు

ఇంకా జాడ తెలియరాలేదని వార్త

భాట్మండూ, నవంబరు 8

గౌరీశంకర్ శిఖరారోహణ ప్రయత్నంలోవున్న జపానీయుల జట్టు జాడ ఇంకా తెలియరాలేదు.

విమానాల్లో వెళ్ళి చూచినందువల్ల ప్రయోజనం లేదనీ, వారు 20 వేల అడుగుల ఎత్తులో ఏర్పరచుకొన్న క్యాంపుకు వెళ్ళిచూస్తే వారి జాడ తెలియరావచ్చుననీ అన్వేషకు లంటున్నారు

బహుశా వీరు టిబెట్ భూభాగంలోని పొరపాటున ప్రవేశించి వుండవచ్చునని పలువురి ఆశ. 1956 లో బ్రిటిష్ పర్వతారోహకుల జట్టుఇలాగే శిఖరారోహణ యత్నంలో, టిబెట్‌లో ప్రవేశించిందట

చైనా ప్రభుత్వ నిరసనకు భారత ప్రభుత్వం జవాబు

ఉభయ ప్రభుత్వాల మధ్య స్నేహం ప్రపంచ శాంతికి దోహదమని వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 8

చైనా ప్రభుత్వంపట్ల, చైనా ప్రజలపట భారత దేశం స్నేహపూర్వక వైఖరినే ప్రదర్శిస్తున్నదనీ, ఆంతరంగిక వ్యవస్థలలో భేదమున్నప్పటికీ యీ రెండు ఆసియాదేశాల మధ్య స్నేహసంబంధాలు నెలకొనడంవల్ల భారత, చైనా దేశాల ప్రయోజనాలకేగాక మొత్తం ప్రపంచానికే లాభదాయకమనీ తెలుపుతూ చైనా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం ఒక పత్రాన్ని పంపింది.

వివాదాలన్నింటినీ శాంతియుత పద్ధతుల్లోపరిష్కరించడానికి కృషిచేయడం, ఎక్కడైనా దురాక్రమణ జరిగితే అందుబాటులోగల అన్ని పద్ధతుల ద్వారా ప్రతిఘటించడం తమ దృఢ విధానమని పునరుద్ఘాటించింది.

భారత భూభాగంనుంచి చైనా దళాలను ఉపసంహరించుకోవాలనీ, చిన్న చిన్న వివాదాలను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకోడానికి పూనుకోవాలనీ భారత ప్రభుత్వం తన పత్రంలో కోరింది.

నవంబరు 4 వ తేదీన న్యూఢిల్లీలోని చైనా రాయబారి పాన్ జులకి భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వశాఖ ఈ పత్రాన్ని అందజేసింది. అక్టోబరు 25 వ తేదీన చైనాప్రభుత్వం పంపిన నిరసన పత్రానికి జవాబుగా దీనిని యిచ్చారు.

అక్టోబరు 21 తేదీన తూర్పు లడక్ ప్రాంతంలో జరిగిన సంఘటనపై చైనా ప్రభుత్వం యిచ్చిన వివరణను యీ పత్రంలో నిరాకరించారు. చైనా ప్రకటన "వాస్తవ విషయాలకు విరుద్ధంగాను, సత్యవిదూరంగానూ ఉన్నది" అని పేర్కొన్నారు.

ఈ పత్రంలో చాంగ్ చెన్మో లోయలో జరిగిన విషాద సంఘటనలోని నిజ విషయాలను వివరించారు. ఏనాడూ భారతీయ దళాలు దురాక్రమణ వైఖరి తీసుకోలేదన్నారు వైగా, యీ భారత దళాలు మామూలు గస్తీ విధులను నిర్వహించుతుండగా, వారిపై చైనా దళాలు - ఒకటి కొండపైనుంచీ, మరొకటి చెన్మో నదికి ఆవలివైపు నుంచీ - హఠాత్తుగా క్రూరమైన దాడి జరిపాయని పేర్కొన్నారు.

తమకంటె భారీ ఎత్తున సాయుధులైన చైనా దళాలు కొండపైనుండి మోర్టారులు, గ్రనేడ్లతో సన్నద్ధులై వుండగా ఒక్క రైఫిళ్ళు మాత్రమే ధరించిన భారతీయపోలీసులు అననుకూల పరిస్థితిలోవుండికూడ దాడి జరిపారని చెప్పడాన్ని వాస్తవాన్ని గుర్తించగలిగినవారెవరూఅంగీకరించరని తెలిపారు

తర్వాత యీపత్రంలో అనేక సర్వే మ్యాప్‌లను, అధికారపత్రాలను ఉల్లేఖించారు. తద్వారాఈనాటి భారతీయ మ్యాపులలో చూపబడుతున్న విధంగా అంతర్జాతీయ సరిహద్దు ఒక వంద యేండ్లనుంచీ వుంటున్నదనీ, కాబట్టి దీని విషయమై సందేహానికి తావులేదనీ చెప్పారు. 1867-68 నుంచీ యీ ప్రాంతం సవివరంగా సర్వేచేయబడుతున్నదనీ, సంప్రదాయంమీద ఆధారపడి మాత్రమేగాక,యీ సర్వేల మీద ఆధారపడికూడ భారతీయ మ్యాప్‌లలో సరిహద్దులు నిర్ణయించబడ్డాయనీ తెలిపారు.

లడక్ వద్దసంఘటన జరిగిన ప్రాంతం భారతీయ భూభాగం కావడమేగాక, అది ఇంకా చాల లోపలికి ఉన్నదన్నారు. కోంగా కనుమకు తూర్పు, దక్షిణ, ఉత్తర ప్రాంతాలతో సహా మొత్తం ఆప్రాంతమంతా తమదేనని, ఎప్పుడూ అది సింకియాంగ్, టిబెట్టులలోని స్థానికాధికారుల పాలనలో వున్నదనీ చైనాచేసే వాదనను నిరాకరించారు.

సంప్రదాయంగా వస్తున్న యీ అంతర్జాతీయ సరిహద్దుల్లో భారతీయ గస్తీశిబిరాలను యిదివరలో ఎందుకు ఏర్పరచలేదో వివరిస్తూ, ఈప్రాంతంలో జనవినివాసం చాలతక్కువనీ, చైనా నుంచి దురాక్రమణ జరుగుతుందని ఆశించడానికి ఆస్కారం కనిపించలేదనీ ఆ పత్రంలో చెప్పారు. గత సంవత్సరాల్లో గస్తీదళాలను పంపడంతోనే సంతృప్తిచెందా మన్నారు.

ఆప్రాంతంలో చైనా విముక్తిసైన్యం ఎప్పుడూ కాపలాకాస్తూనే వున్నదన్న చైనా వాదనను నిరాకరిస్తూ 1954-56 లో భారతీయ గస్తీదళాలకు చైనా బలగాలు ఏనాడూ కనిపించలేదన్నారు కాని1957లో షింగ్‌లంగ్, దానికిఉత్తరానమాత్రం చైనాసైనికులు చొరబడడం కనిపించిందని అన్నారు. ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో చైనా వారు నిర్మించిన రోడ్డువున్న ప్రాంతానికి భారతీయ గస్తీదళాలు ఇళ్ళలేదన్నారు ఈ రోడ్డును చైనా నిర్మించినంత మాత్రాన వేరే విధమైన నిర్ణయానికి రానవసరం లేదనీ, యీ పని భారత ప్రభుత్వానికి తెలియకుండా జరిగిందనీ చెప్పారు. ఈ ప్రాంతం జనావాసానికి చాల దూరంలో వుండడమేగాక తమతో స్నేహ సంబంధాలు కలిగివున్న చైనా ప్రభుత్వం యీ ప్రాంతంలోకి చొరబడి ఒక రోడ్డును నిర్మిస్తుందని శంకించడానికికూడ అప్పుడు కారణంకనిపించలేదన్నారు.

ఆ పత్రంలో ఇంకా ఇలా తెలియజేశారు

"ఈవాస్తవ విషయాలను (లాంగ్జులోను, తూర్పు లడక్‌లోను జరిగిన రెండు ఘటనలు) సమన్వయించి చూచినప్పుడు, యింకా యీసరిహద్దు పొడవునా చైనా కనబరచే దురాక్రమణ వైఖరులను, చైనా ప్రభుత్వం తరఫున జరుగుతున్న ప్రచారాన్ని గమనించినపుడు, పూర్వం భారత దేశంచైనాలు రెండూ కలసి ఏ సామ్రాజ్యవాదం మీదనైతే పోరాటం జరిపాయో, అలాంటి పాత సామ్రాజ్యవాద రాజ్యాల, కార్యకలాపాలనే యీనాటి చైనా చర్యలు ద్యోతకం చేస్తున్నాయి. ఇదివరలో సామ్రాజ్యవాదాన్ని ఆసేకసాధ్యం తెగనాడిన చైనా ప్రభుత్వమే ఇప్పుడు స్వవదన విఘాతానికి పాల్పడడం చాల విచారాన్ని కలిగిస్తున్నది"

భారతదేశం ఎల్లప్పుడూ శాంతినే కాంక్షించుతున్నదనీ, వివాదాల పరిష్కారానికి యుద్ధ మనస్తత్వంతో కూడిన చర్యలకు ఏప్పుడూ వ్యతిరేకమేననీ ఆ పత్రంలో పేర్కొన్నారు. చైనా ప్రభుత్వంపట్ల, చైనా ప్రజలపట్ల భారతదేశానికి స్నేహపూర్వక వైఖరి మాత్రమే గలదనీ, ఆంతరంగిక వ్యవస్థలు భేదించుతున్నప్పటికి, యీ రెంటి

(మిగతా 4 వ పేజీలో)

ఆంధ్రలో సహకారోద్యమ వ్యాప్తికి రు. 80 కోట్లు

తృతీయ ప్రణాళిక అంచనాల గురించి సహకార సంఘాల రిజిస్ట్రారు వివరణ

[విశాలాంధ్ర విలేఖరి]

హైద్రాబాద్, నవంబరు 9

తృతీయ ప్రణాళిక ఆఖరుకు ఆంధ్రలో నూటికి నూరు గ్రామీణ కుటుంబాలను సహకారసంఘాలలో చేర్చి, వారికి దాదాపు 80 కోట్ల రుణం యివ్వడానికి తగు కార్యక్రమం తీసుకోబడుతుందని సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ వి. విశ్వనాథచెట్టి నేడిక్కడ తెలియజేశారు.

అఖిల భారత సహకార వారోత్సవ సందర్భంలో జరిగిన సభలో మాట్లాడుతూ రిజిస్ట్రారు ఈ విషయాలను తెలియజేశారు.

ఈ సంవత్సరం మార్చి 31 వ తేదీకి రాష్ట్రంలో 11 వేల 394 ప్రాథమిక సహకార సంఘాలున్నాయనీ, ఇవి గ్రామీణ కుటుంబాలలో మూడికి 24 వంతులు మాత్రమేవనీ, వీరికి రు 13 కోట్ల 78 లక్షలు యివ్వబడుతూందనీ అన్నారు.

గత ఆర్థికసంవత్సరం ఆఖరుకు మార్కెట్ కేంద్రాలలో 52గిడ్డంగులు, గ్రామీణ ప్రాంతాలలో 136 గిడ్డంగుల నిర్మాణం ప్రారంభమైందనీ, ఈసంవత్సరం మరో 42 గిడ్డంగులు, 75 గ్రామీణ గిడ్డంగులు, ప్రాసెసింగ్ యంత్రాలు నెలకొల్పబడతాయని అన్నారు ఇంకా ఇలా అన్నారు

"సహకారశాఖ నేడు గ్రామీణ ఉత్పత్తిదారులకి సహకార పరపతితోబాటు మార్కెటింగ్ సౌకర్యాలను వ్యాప్తి చేయడానికి నిర్దిష్టమైన విధానాన్ని అవలంబించుతూంది. తెలంగాణా ప్రాంతంలో సిబ్బంది లేకపోవడం వలన సహకార విధానం చాలా వెనుకబడివుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత సిబ్బందిని పెంచడానికి తగు చర్యతీసుకున్నారు

ప్రతి జిల్లాకు ఒక డిప్యూటీ రిజిస్ట్రారు ఉన్నారు. కాని జిల్లాలో కార్యకలాపాలను చూసుకోవడం చాలా కష్టంగాఉంది. ఇప్పటికి ఆరు జిల్లాలను రెండేసి భాగాలుగా చేసి యిద్దరు డిప్యూటీరిజిస్ట్రారుల చొప్పున నియమించడమైంది.

వరంగల్ జిల్లాను రెండుభాగాలుగా చేయడానికి ప్రతిపాదనవుంది. ఖమ్మం, హైద్రాబాద్ జిల్లాలను కూడా అదే విధంగా చేయవచ్చు."

తెలంగాణాలో సహకార సంఘాల నిర్మాణాన్ని త్వరితపరచడం కోసం ఎపెక్స్ బ్యాంకు యిచ్చే బుణాన్ని యీ డుకోట్లరూపాయలవరకూ హెచ్చించుతున్నామనీ, తెలంగాణా ప్రాంతంలో ఈ శాఖ క్రింద ఖర్చుచేసే డబ్బును హెచ్చించుతున్నామనీ అన్నారు. సహకార సంఘాలకు ఒక కోటి రు. 5 లక్షల 99 వేల నుండి ఒక కోటి 25 లక్షల 99 వేలకు, సహకార గృహ నిర్మాణపథకాలకు రు. 30లక్షల 95 వేలనుండి రు 1 కోటి 18 లక్షల 84 వేలకు హెచ్చించామని అన్నారు

సహకార సంఘాల జమాఖర్చులను తనిఖీ చేయడానికి 150 మంది సహకార ఇనస్పెక్టర్లను తెలంగాణా ప్రాంతంలో నియమించడం అయింది. అని శ్రీ విశ్వనాథచెట్టి తెలియజేశారు.

భౌతిక శాస్త్రంలో ప్రత్యేక పరిశోధనలుచేసి, థీసిస్ సమర్పించినందుకుగాను, శ్రీ ఎ వి కృష్ణారావు, శ్రీ వి వి. వరదరాజులుగార్లకు ఆంధ్ర విశ్వవిద్యాలయం పిఎచ్‌డిలు ఎం. ఎస్. సి. డిగ్రీ, పట్టాలిస్తుంది

ఆంధ్రలో మరిమూడు గోదాముల నిర్మాణం

కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు వెల్లడి

[విశాలాంధ్ర విలేఖరి]

హైద్రాబాద్, నవంబరు 6

ఈ సంవత్సరంలోగా కరీంనగర్, నర్సరావుపేట, హిందూపూర్ పట్టణాల్లో మరి మూడు గోదాములను నిర్మించడానికి రాష్ట్ర గోదాముల కార్పొరేషన్‌వారు నిర్ణయించారు.

ఇంతక్రితం ఆదుదాలవలస, విజయనగరం, నెల్లూరు, కడప, తాడిపత్రి, సూర్యాపేట, జహీరాబాద్, పెద్దపల్లి పట్టణాల్లో గోదాములను నెలకొల్పారు ఇవన్నీ అద్దెకు తీసుకున్నవి. ఈ ఎనిమిదింటి పరిమాణం కలిపితే మొత్తం 71,500 టన్నులు.

ఈ గోదాములన్నీ రాష్ట్ర గోదాముల కార్పొరేషన్‌వారు నెలకొల్పుతున్నారు. శాస్త్రీయ పద్ధతిని సరకుల నిల్వకు అవకాశాలు కల్పించడానికి, మంచి ధర వచ్చేవరకు రైతు సరకును నిల్వజేసుకోడానికి, ఈ సరుకు హామీపై బ్యాంకుల నుండి రుణాలు తీసుకోడానికి తగువీలు కల్పించడానికే ఈ గోదాములను నిర్మించుతున్నారు.

1956 లో ఈ కార్పొరేషన్‌ను రు లక్షలు చెల్లించబడిన మూలధనం, అంతమేరకు కేంద్రగోదాముల కార్పొరేషన్, రాష్ట్రప్రభుత్వం కలిసి చెల్లించిన ధనంతో ప్రారంభించారు కోటి రూపాయలవరకు వాటాలు సేకరించవచ్చు

రాష్ట్ర మార్కెటింగ్ ఉద్యోగి, రాష్ట్ర గోదాము కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు అయిన శ్రీ అన్నామలై ఈ వివరాలను తెలియజేశారు.

వర్తకుల అక్రమ విధానాలకుండి ఉత్పత్తిదారుని రక్షించడానికి రాష్ట్రమంతటా 79 మార్కెటింగ్ యూనిట్లను నెలకొల్పారని కూడా తెలిపారు. తృతీయ ప్రణాళికలో అంచనాల గురించి ఈ విధంగా తెలియజేశారు:

"తృతీయ ప్రణాళిక ఆఖరుకు రాష్ట్రంలో ఆహారధాన్యాలు 43.60 లక్షల టన్నులు, 0 69 లక్షల చెళ్ళపత్తి, 1 14 లక్షల టన్నుల వెల్లం, 5 52 లక్షల టన్నుల నూనెగింజలు, (1955 - 56 నాటి ఉత్పత్తితో పోల్చితే) ఆదనంగా పండుతాయని అన్నారు 1955-56 లో ఆహార పదార్థాలు 54 21 లక్షల టన్నులు, పత్తి 1 31 లక్షల టన్నులు, వెల్లం 5 16 లక్షల టన్నులు, నూనెగింజలు 12 48 లక్షల టన్నులు పండాయి

వికారి నామ సంవత్సర
కార్తీక శుద్ధ
దశమి ఉ. 9-40
పూర్వాభాద్ర తె. 3-40

విశాలాంధ్ర

మంగళవారం 10-11-1959

ప్రమాద చిహ్నాలు

"రెండేండ్ల తర్వాత దేశంలో ఎన్నికలు జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. నేడున్న ప్రమాదాన్నెదుర్కొనేందుకు మనం ఎన్నికల సంగతి మరచిపోవాలి". ఈ మాటలు చెప్పింది ఎన్నికలంటే గిట్టని ఎవరో నియంతకాదు; ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు అశోక మెహతా.

కేరళలో ఏర్పడ్డ 'ప్రమాదా'న్నెదుర్కొనేందుకు, ఈ ప్ర. సో. పార్టీ నాయకులకు ఎన్నికలు అడ్డులో కాంగ్రెసుతో పొత్తు అవసరమయ్యాయి. దేశాన్ని ఎదుర్కొంటున్న 'ప్రమాదాన్ని' తప్పించేందుకుగాను, అసలు ఎన్నికలు లేకపోవటమే వారికిష్టం. ఈ 'ప్రమాదం' ఏమిటి, ఈ నాయకుల మనస్తత్వం ఏమిటి?

దేశరాజకీయాలలో కమ్యూనిస్టు వ్యతిరేకత, విదేశ వ్యవహారాలలో సోషలిస్టు దేశాలపట్ల ద్వేషం— ఈ రెండే ప్ర.సో.పార్టీ నాయకుల ఆలోచనలకు చాలా కాలంనుంచి పునాదిగా ఉంటున్నాయి. కాంగ్రెసుపార్టీపట్ల వారి దృక్పథం కూడా ఈ రెండు 'ప్రాథమిక' సూత్రాలపైననే ఆధారపడివుంటోంది. ఈ 'వ్యతిరేక' విధానాలవలన సోషలిస్టు ఆశయానికి జరుగుతున్న హానికాని, తమ పార్టీకి జరుగుతున్న నష్టంకాని, వారికి పట్టదు. ఇకము దుకూడా ప్ర.సో.పార్టీ ఇదే విధానాన్ని మరింత 'పట్టుదల'గా అమలు జరపనిశ్చయించుకున్నట్లు బాంబాయి మహాసభలో ఆమోదించబడిన రాజకీయ తీర్మానం తెలియజేస్తున్నది.

భారత చైనా సరిహద్దు వివాదం స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవాలని కమ్యూనిస్టుపార్టీ వాంఛిస్తున్నది. 9మంది భారతీయ సైనికుల మరణానికి దారితీసిన లడక్ ఘటనలపై భారత ప్రజలకు కలిగిన విస్మయ విషాదాలలో తాము కూడా పాలు పంచుకుంటున్నామని కమ్యూనిస్టుపార్టీ సెక్రటేరియట్ ఆఘటన జరిగిననాడే ప్రకటించింది. ఇతటి ప్రాణనష్టానికి త్రోవతీసిన యీ తుపాకి కాల్పులు ఏవిధంగాను సమర్థనీయంకావని తెలియజేసింది. అయితే ఈ దురదృష్టకర ఘటనల నాధారంగా చేసుకుని యుద్ధవాతావరణం, ఏర్పడట్లు, ప్రచారంచేయరాదని, మొత్తం భారత విదేశాంగ విధానాన్ని తిరగదోడాలనేధోరణి ప్రమాదకరమని కూడా కమ్యూనిస్టు పార్టీ నొక్కిచెప్పింది.

ప్ర. సో. పార్టీకి ఈవిధానం నచ్చదు. చైనాతో పూర్తిగా తెగతెంపులు చేసుకోవాలని చైనా వ్యతిరేక యుద్ధవాతావరణాన్ని దేశంలో కలిగించాలని ఆపార్టీ నాయకుల వాంఛ. ఇందుకు ప్రధానమైన ఆటంకం కమ్యూనిస్టుపార్టీ. కనుకనే కమ్యూనిస్టుపార్టీ 'జాతీయశక్తుల నుండి వేరు పడిపోయిందని' వారు తమ తీర్మానంలో పునశ్చరణ చేశారు.

కమ్యూనిస్టు వ్యతిరేకప్రాతిపదికపై కేరళలో కాంగ్రెసుతో ఏర్పరచుకున్న పొత్తును దేశవ్యాపితంగా విస్తరింప జేయాలని ప్ర.సో. పార్టీ నాయకుల వాంఛ. అందు కనుగుణంగానే వారు రాజకీయ తీర్మానాన్ని తయారుచేశారు.

"విధానాల విషయమై కాంగ్రెసుతో గల విభేదాలు తగ్గినప్పటికీ, ఆచరణలో వ్యత్యాసాలుఅలాగేఉన్నాయి. గనుక కాంగ్రెసుతో సహకారానికి పరిస్థితులు అనుకూలంగా లేవు" అని ప్ర.సో. పార్టీ నాయకులు ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నారు. కాంగ్రెసుతో ఎప్పుడు ఎలా సహకరించాలి అనే ఆలోచనా ధోరణిలో తయారైన ఈ తీర్మానానికి ప్రతినిధులనుండి తీవ్రమైన ఆక్షేపణ వచ్చింది. ఫలితంగా 'విధానాలలోను, ఆచరణలోను కాంగ్రెసుతో విభేదాలున్నంత' వరకు సహకారం సాధ్యంకాదని సవరించారు. కాంగ్రెసుతో సహకారం అనే అంశాన్ని మొత్తం తీర్మానం నుండి తొలగించాలనే సవరణకు 302 వోట్లు అనుకూలంగానూ, 419 వోట్లు వ్యతిరేకంగానూ రావడంవల్ల; అది వీగిపోయింది.

కాంగ్రెసుతో దేశవ్యాపిత 'సహకారం'కోసం ప్రాకులాడే నాయకత్వ ధోరణిపట్ల ప్ర. సో. పార్టీ ప్రతి స్థులలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైనప్పటికీ కమ్యూనిస్టు వ్యతిరేక పునాదిపై కేరళలో తమ పార్టీ కాంగ్రెసుతో పొత్తు రచుకున్నపొత్తును ప్రతినిధులలో ఏఒక్కరూ విమర్శించకపోవటం గమనార్హం. ప్ర. సో. పార్టీ నాయకులలోనేగాక, పార్టీ సభ్యులందాలోను, కమ్యూనిస్టు వ్యతిరేకత ఎంత గాఢంగా ఉన్నదో ఈ అంశం తెలియజేస్తున్నది ఈ గుడ్డి కమ్యూనిస్టు వ్యతిరేకత నాధారంగా చేసుకుని, ప్ర. సో. పార్టీ నాయకులు మొత్తం కాంగ్రెసు పార్టీతో దేశవ్యాపితంగా పొత్తు కుదుర్చుకోవాలనే పథకాలను వేయగల్గుతున్నారు, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే ప్ర. సో. పార్టీ క్రమంగా ప్రతిపక్ష స్వభావాన్ని పూర్తిగా కోల్పోయి, అధికారపార్టీతో చేతులుకలిపినా ఆశ్చర్యంలేదు.

దేశానికి ప్రమాదం ఏర్పడిందనే వాతావరణాన్ని సృష్టించి, కమ్యూనిస్టు వ్యతిరేకతను రెచ్చగొట్టి, కాంగ్రెసుతో చేతులు కలిపి, వీలైతే ఎన్నికలే లేకుండా చేయాలని అశోక్ మెహతా వాంఛిస్తున్నారు. దేశానికి ప్రమాదం ఏర్పడినమాట నిజం. అయితే ఆ ప్రమాదం అశోక మెహతా ప్రకటించినట్లు 'చైనా దురాక్రమణ' వల్ల ఏర్పడటం లేదు. సరిహద్దు సంఘటనల నాధారం చేసుకుని, భారత విదేశాంగ విధానాన్ని, వీలైతే మొత్తం ప్రజాస్వామ్య పద్ధతులనే తిరగదోడాలన్న ధోరణులే నిజమైన ప్రమాదం.

ఈ ప్రమాదాన్నెదుర్కొటానికి ప్రజలందరూ ఐక్యకృషి చేయడం అవసరం.

గుడ్డి కమ్యూనిస్టు వ్యతిరేకతతో తమ పాత్ర నాయకులు ప్రజాస్వామ్య సూత్రాలనే వ్యతిరేకించే దశకు ఎలా దిగజారుతున్నారో ప్ర. సో. పార్టీ సభ్యులు ఇప్పటికైనా గ్రహించటం మంచిది.

బస్సురూట్లు జాతీయం వల్ల కార్మికులు నిరుద్యోగులవరాదు

రిక్రూట్‌మెంటు విషయమై కార్మిక సంఘాలతో సంప్రతించాలని మోటారు కార్మిక ప్రతినిధుల తీర్మానం

విజయవాడ, నవంబరు 9

బస్సురూట్లను జాతీయం చేసుకొనే సందర్భంలో ఏ ఒక్క కార్మికుడు నిరుద్యోగానికి గురికారాదని, ఒకవేళ కొందరు ఎక్కువైన పరిస్థితి వస్తే సీనియారిటీనిబట్టి ఆ తర్వాత వచ్చే ఖాళీలలో వారి సేనియమింఛాలని, అన్ని సందర్భాలలోను మోటారు కార్మిక సంఘాల ప్రతినిధుల సలహాలను ఆర్. టి. సి. అధికారులు తీసుకోవాలని కోరుతూ నిన్న యిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సు ఫెడరేషన్ ప్రతినిధుల సమావేశం తీర్మానించింది.

హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన ఈ సమావేశానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య యం. యల్. ఏ. గారు అధ్యక్షత వహించారు.

(సమావేశం విశేషాలను అందినంత వరకు నిన్ననే యిచ్చాము. యిప్పుడు తీర్మానాలను యిస్తున్నాము—సం).

కార్యదర్శి నివేదికపై సుదీర్ఘంగా చర్చించిన తర్వాత ప్రతినిధులు క్రింది తీర్మానాలను ఆమోదించారు.

తీర్మానాలు

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్ రవాణా కార్పొరేషన్ వారు కృష్ణా జిల్లాలో బస్ రూట్లను జాతీయం చేయు సందర్భంలో అవలంబించిన పద్ధతులను వివరంగా చర్చించినపిమ్మట కార్పొరేషన్ వారు స్వాధీనం చేసుకునే రూట్లలోని కార్మికులను తీసుకునేటపుడు, యీ దిగువ పద్ధతులను అనుసరించాలి.

(అ) బస్ రూట్లనుకేటాయించేసుకున్న ప్రతిపాదికగా ఆయా రూట్లలోని కార్మికులకు నిరుద్యోగంలేకుండా చూడాలి.

(ఆ) సర్వసాధారణంగా ఏ తరగతి కార్మికులను ఆ తరగతిలోనే విద్యార్హతలతో నిమిత్తం లేకుండా చేర్చుకోవాలి. ఏ తరగతిలోనైనా చాలినంతమంది పర్మనెంటు వర్కర్లు లేనప్పుడు ఆ తరగతిలోని తాత్కాలిక వర్కర్లను తీసుకునే యందు ఆ తరగతులలోని పర్మనెంటు కార్మికులకు చేర్చుకోవాలి.

(ఇ) ఆయా ఆయారూట్లకు సంబంధించిన కార్మికులను చేర్చుకునేపుడు, జిల్లాలో ఆయా రూట్లకు సంబంధించిన కార్మిక సంఘాలిచ్చిన కార్మికుల జాబితాలనే ఆధారంగా తీసుకుని ఆయా యూనియన్ల ప్రతినిధులతో కూడిన కమిటీ తోడ్పాటుతో కార్మికులను చేర్చుకోవాలి.

(ఈ) ఒక రూటులోగాని, ఒక జిల్లాలోగాని కార్మికులను చేర్చుకోవడం పూర్తియిన వెంటనే ఆ రూటులోగాని, జిల్లాలోగాని ఎవరయినా కొద్దిమంది మిగిలే పరిస్థితి యేర్పడితే వారి వెయిటింగు లిస్టును వెంటనే ప్రకటించాలి. సెలవు, ఖాళీలు మొదలగువాటిలో ఈలిస్టులోని వారినే నియమిస్తూ కార్పొరేషన్‌లో ఏర్పడే ఖాళీలలో సీనియారిటీనిబట్టి వెయిటింగ్ లిస్టులోనివారినే చేర్చుకోవాలి. ఏ పరిస్థితులలోనూ బయటవారిని చేర్చుకోరాదు.

(ఉ) పై విషయాలలో ఏవైనా సద్దుబాట్లు అవసరమనుకున్నప్పుడు, ఆయా యూనియన్ల ప్రతినిధులు, యీ సభ ఎన్నుకునే కమిటీ సభ్యులు కార్పొరేషన్ అధికారులతో చర్చించడంద్వారా తగిన ఏర్పాట్లు చేసుకోవచ్చును.

2. ఆర్. టి. సి అధికారులు కృష్ణా జిల్లాలో బస్ కార్మికులను చేర్చుకోవడంలో మొదట్లో యూనియన్ కిచ్చిన అవగాహన, అవలంబించిన పద్ధతులు క్రమేపీ మార్చివేశారు. తత్ఫలితంగా కొన్ని రూట్లలో చిరకాలంగా పని చేస్తున్న కొందరు పర్మనెంటు కార్మికులను నిరుద్యోగులుగాచేసి, వారికు సంబంధంలేని కొందర్ని చేర్చారు. కార్పొరేషన్ ఆఫీసర్లు అవలంబించిన యీ అక్రమ పద్ధతులను యీ సమావేశం నిరసిస్తున్నది. ఈ విషయంలో యీ ఆఫీసర్ల చర్యలను అరికట్టనిచో, రూట్లలోని పర్మనెంటు కార్మికులకు అన్యాయం జరగడమేగాక, కార్పొరేషన్‌లో అవినీతి, లంచగొండితనం, బంధుప్రీతి మొదలగు చెడు లక్షణాలు ప్రబలి, ప్రభుత్వాశయమే దెబ్బతింటుంది.

3. ఆర్. టి. సి. వారు జిల్లాలో తీసుకున్న రూట్లలోని కార్మికులను నియమించుకొనడంలో ఎదుటికప్పుడు ఉత్పన్నమయ్యే సమస్యల విషయంలో సభ్య స్థాయిలోని అధికారులతో సంప్రతించి అవసరమగు వ్యవహరించుకొనడానికి యీ దిగువ సభ్యులతో కూడిన కమిటీకి అధికార మిచ్చడమయినది.

శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య (యం. యల్. ఎ.), జోశ్యభట్ల సత్యనారాయణ, యం. యల్. అంజయ్య, యం. వి. యన్. కవర్డీ, అబ్దుల్ రహీం, కె. వీరాచారి, రులపి వెంకటేశ్వర్లుగార్లు.

ఆ తర్వాత కృష్ణాజిల్లాలో అన్ని రూట్లను స్వాధీనం చేసుకొన్నా విజయవాడ, బందరు సిటీసర్వీసులను స్వాధీనం చేసుకోలేదు. కనుక వాటిని వెంటనే వశపరచుకోవాలనీ, మోటారుబండ్లపై అధిక పన్నులు తగ్గించి, ప్రయాణీకుల పన్ను రద్దు చేయాలనీ, ప్రత్యేక విచారణాధికారి సిఫారసుచేసిన కనీసవేతనాల రిపోర్టును అమలుజరపాలనీ, ఢిల్లీ రవాణా కార్మికులపై దమన విధానాన్ని ఖండిస్తూ ట్రాన్సుపోర్టు లేబరుబిల్లు సక్రమంగా పాసవడానికి తగిన ఆందోళన చేయుటకు కేంద్ర, రాష్ట్ర ఫెడరేషనులకు చెరి 0-4-0 లు వంతున అనుబంధ రుసుము వెంటనే చెల్లించాలని మరికొన్ని తీర్మానాలు చేశారు.

అమెరికాలో ఉక్కు కార్మికుల సమ్మె విరమణ

పిట్స్‌బర్గ్, నవంబరు 9

అమెరికాలో 116 రోజులుగా సమ్మె చేస్తున్న 5 లక్షల మందిఉక్కు కార్మికులు నేడు సమ్మెను విరమించుకొని పనిలో ప్రవేశించారు.

కాని కర్మాగారాలు సమ్మెకు ముందున్న ఉత్పత్తి స్థాయి నందుకోవడానికి 6 వారాలు పడుతోంది. అమెరికాలో వారానికి 26 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. కాని 5 వారాలకు మళ్ళీ కార్మికులు సమ్మె ప్రారంభించవచ్చు.

ఎందుకంటే, యజమానులకు, కార్మికులకు మధ్య రాజీ కుదరలేదు.

సంప్రదింపులు జరుగుతూ వుండగా కార్మికులు సమ్మె చేయరాదని ఫెడరల్ కోర్టు చేసిన ఉత్తర్వును సుప్రీంకోర్టు భగ్నపరచినందువల్ల కార్మికులు పనిలో ప్రవేశించారు.

భిలాయ్

ఉక్కు రేకుల ఉత్పత్తి ప్రారంభం

భిలాయ్, నవంబరు 8

భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలో ఉక్కు కడ్డీల నుండి ఉక్కు రేకులు తయారు చేయడం నేడు ప్రారంభమయింది.

12 వందల డిగ్రీల వేడి ఎక్కువరకు కాచిన ఎర్రని ఉక్కు కడ్డీలను రోలింగు మిల్లు రేకులుగా మార్చింది.

ఇలాంటి రోలింగ్ మిల్లులు భిలాయ్ కర్మాగారంలో మరో మూడు స్థాపిస్తారు. ఈ మిల్లులు సంవత్సరానికి 10 లక్షల టన్నుల ఉక్కు కడ్డీలను రేకులుగా మార్చగలవు.

భిలాయ్ ఫ్యాక్టరీలో ఉక్కు కడ్డీలు తయారు చేయడం అక్టోబరు 12 న ప్రారంభమయింది. ఇప్పటికి 4 వేల టన్నుల ఉక్కు తయారు చేశారు.

నేడు రోలింగు మిల్లులో కార్యక్రమం జయప్రదంగా ప్రారంభమైన వెంటనే భారత - సోవియట్ చీఫ్ ఇంజనీయర్లు ఒకరినొకరు అభినందించుకొన్నారు.

ఢిల్లీలోని అధికార కేంద్రీకరణ

తగ్గించేందుకు ప్రతిపక్షాల ఐక్య కృషి అవసరం

మదురై, నవంబరు 9

ప్రస్తుతం ఢిల్లీలో కేంద్రీకృతమైన అధికారాన్ని వికేంద్రీకరించడానికి మద్రాసు రాష్ట్రంలో వున్న ప్రతిపక్షాలన్నీ కలసి కృషిచేయాలని ద్రవిడ మున్నేత్ర కజగం నాయకుడు శ్రీ సి యన్. అన్నాదురై సూచించారు.

శ్రీ అన్నాదురై గతరాత్రి యిక్కడికి బహిరంగసభలో మాట్లాడుతూ ఢిల్లీలో కేంద్రీకృతమైన అధికారాన్ని తగ్గించాలనే విషయంలోనూ, రాష్ట్రాలకు తగినంతగా అధికారం దక్కాలనే విషయంలోనూ కమ్యూనిస్టుపార్టీతోసహా అన్ని ప్రతిపక్షాలకు ఏకాభిప్రాయం కలదన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రతిపక్షాల సహకారం కావాలంటూనే తృతీయ ప్రణాళికకు సంబంధించిన ముఖ్యమైన విషయాల్లో ప్రతిపక్షాల వారితో సంప్రతించకుండానే ఢిల్లీలో ఒక నిర్ణయానికి వచ్చారని శ్రీ అన్నాదురై విమర్శించారు.

'కాయగూరలకు తెగుళ్లు - నివారణ'అన్న దానిపై ఫీచర్ కథనాన్ని సందుకోగానే, ఆంధ్ర విశ్వ విద్యాలయం నిరక్షరాస్యత శ్రీ ఎడ్వర్డ్ ధర్మరాజుగారికి యం. యస్. పి (ఎగ్రికల్చర్) ఫస్టుక్లాసును ఇచ్చింది.

యుద్ధకూటమి పట్ల గినీ వైముఖ్యం

విదేశాంగ విధానాన్ని వివరిస్తూ అధ్యక్షుని వెల్లడి

న్యూయార్క్, నవంబరు 9

కొత్తగా ఏర్పడిన గినీ రిపబ్లిక్ ప్రపంచంలోని ఏ యుద్ధకూటమిలోనూ తలదూర్చబోదని, గినీ అధ్యక్షుడు సెకూటేరే నేడు టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రకటించారు.

తటస్థ విదేశాంగ విధాన విషయమై గినీ దృక్పథమేమని విలేకరులు ప్రశ్నించగా అధ్యక్షుడు ఇలా సమాధానమిచ్చారు

"ఏ యుద్ధకూటమిలో కూడ తలదూర్చకూడదనేది మా దేశవిధానము. ఆఫ్రికా సంస్కృతీ, వ్యక్తిత్వాలను గురించి ప్రపంచానికి బొత్తిగా తెలియదని చెప్పడమే ఈ విధానతాత్పర్యం. పేదరికదేశాల దారిద్ర్యాన్ని అర్థం చేసుకొని, ఆ దేశాల సిద్ధాంతాలు న్యాయమయినవిగా గుర్తించి వాటి ఆర్థిక సాంస్కృతిక వృద్ధికై సహాయపడడంకన్నా యుద్ధకూటాలకు విజ్ఞప్తి చేయడమే మా విదేశాంగ విధాన ఆశయం.

ఈ ఉభయకూటాలూ ప్రపంచంలో చాలా పెద్దభాగమయిన ఆఫ్రికా ఖండంలో మానవ దురాక్రమణకు గురవుతున్న సమస్యలను అర్థం చేసుకోవాలని మేము కోరుకున్నాము."

ఈజిప్టులో కమ్యూనిస్టుల అరెస్టు

కైరో, నవంబరు 8

కమ్యూనిస్టు నాయకుడు జీవితం గడుపుతున్న 12 మంది కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టు చేశారని తెలుస్తోంది.

49 మందికంటే ఎక్కువ కమ్యూనిస్టులు నిర్బంధంలోనే వేసుకొన్నట్టు, వి[illegible] తెలియవస్తోంది.

గత వారం, మే అలెగ్జాండ్రియాలో 64 మంది కమ్యూనిస్టులనె నిర్బంధించిన విషయం తెలుస్తోంది.

ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెస్ కార్యదర్శికి జైలుశిక్ష

సైరోబి, నవంబరు 8

ప్రభుత్వంనుండి లైసెన్సు పొందకుండా సభ నిర్వహించారన్న నేరానికి నక్రుమా ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు ఆర్గనైజింగు కార్యదర్శి మార్క్ మిలితాంగకు 8 నెలలజైలుశిక్ష విధించారు.

సభావేదికపై జరిగిన ఉపన్యాసాలలో పలుమారులు "ఉస్సూరు" (అంటే స్వేచ్ఛ అని అర్థం) అనేపదం పలుమారులు వినవచ్చిందని అధికారులు కోర్టు దృష్టికి తెచ్చారు.

విజయవాడ లాడ్జింగులో శవం

విజయవాడ, నవంబరు 9

విజయవాడ, గాంధీనగరంలో రామాటాకీస్ కెదురుగాఉన్న వసంత్ లాడ్జింగు గుమాస్తా అయిన కె. రామమోహనరావు శవం ఆ లాడ్జింగు ఉపరిభాగంలో నేడు కనుగొనబడింది. అతడు నిన్న హత్య చేయబడ్డట్లు భావింపబడుతోంది.

తాలూకా డి. జె. యస్. పి శ్రీ కామేశ్వరరావుగారు ఈ సంఘటన గురించి దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయం

ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 6

1959 సెప్టెంబరు - అక్టోబర్లలో జరిగిన ఆంధ్ర విశ్వ విద్యాలయంవారి ఇంజనీరింగ్ పరీక్షల్లో యీ దిగువ నంబర్లవారు ఉత్తీర్ణులయ్యారు:

ఇంజనీరింగ్ ప్రథమపరీక్ష పార్టు I

మొత్తం ప్యాసయినవారెవ్వరూ లేరు.

గణితం: 4 8 19 31 35 38 40 62 66 75 76 78 82 84 87 91 99 101 06 07 10 13 15 17 18 20 22 24 25 28 30 31 33 34 36 37 42 43 46 49 51 53 57 63 64 68 69

గణితం II: 4 7 8 10 13 18 24 25 31 34 35 40 41 42 43 58 59 70 74 76 78 81 83 86 87 97 100 01 09 11 14 30 34 37 44 47 61 63 66 69

ఫిజిక్స్: 1 4 6 7 8 10 13 16 17 21 22 23 24 28 29 33 36 37 40 54 55 56 63 64 67 68 70 73 74 75 76 79 80 91 96 102 03 12 21 23 24 29 31 34 నుండి 40 42 44 45 46 51 56 60 63 66 69.

కెమిస్ట్రీ: 1 4 6 7 8 9 20 26 28 32 34 35 36 52 53 54 55 58 59 61 62 84 88 90 91 94 95 103 13 14 19 24 41 47 66.

అప్లయిడ్ మెకానిక్స్ I: 24 27 31 32 34 38 39 51 53 56 57 66 75 77 87 96 102 09 15 16 18 20 21 23 27 42 44 48 51 54 62 67

సివిల్ ఇంజనీరింగ్ I: 4 6 7 8 9 28 33 34 110 13 21 59 66

మెకానికల్ ఇంజనీరింగ్ I మరియు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు I: 4 7 8 55 61 103 14 25 37 38 39 47 50 65

ప్రాక్టికల్ జామెట్రీ: 1 4 6 7 8 9 30 93 113 37 61

బిల్డింగ్ ఇంజనీరింగ్: 4 6 7 8 9 25 31 34 38 48 54 61 76 79 83 85 102 04 05 13 34 42.

మెషీన్ డ్రాయింగు: 1 4 6 7 8 9 32 56 79 102 113.

సర్వేయింగు: 1 4 6 7 8 9 113.

వర్క్‌షాపు: 1 4 6 7 9 23 31 32 38 45 50 56 57 59 69 71 72 75 76 78 87 89.

పార్టు II

ప్రథమ శ్రేణి: లేదు.

ద్వితీయ శ్రేణి: 170 మాత్రమే.

గణితము III: 178 79 84 85 86 91 92 93 94 95 96 98 200 01 09 12 13 14 15 18 21 22 29 30 31 38 41 42 44 45 46 48 50 51 52 54.

అప్లయిడ్ మెకానిక్స్ II: 176 77 81 91 95 201 02 04 14 16 28 31 34 35 37 38 40 43 47 48 49 51 54.

సివిల్ ఇంజనీరింగు - II: 173 253.

మెకానికల్ ఇంజనీరింగ్ - II. 173 214 51 53.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ - II 175 76 79 80 81 82 87 88 89 90 94 99 201 07 10 11 13 17 18 20 30 32 33 35 38 41 45 48 50

సర్వేయింగ్: 173 76.

సివిల్ ఇంజనీరింగ్ డ్రాయింగ్: 173 83 202.

మెషీన్ డ్రాయింగ్: 173 187 203 27 31 38 41 43 50.

ఎస్టిమేటింగ్: 173 219.

వర్క్‌షాపు: 173 179 199 205 06 08 16 24.

బి. యి. డిగ్రీ పరీక్ష

పార్టు I

సివిల్ ఇంజనీరింగు

పూర్తిపరీక్ష ప్యాసైనవారు: 259 60 62 79.

గణితం ప్యాసైనవారు: 257 64 67 68 69 71 80 84 85 87.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్ I: 255 56 57 63 80 88.

హైడ్రాలిక్సు I: 255 56 57 63 65 68 69 80

జియాలజీ I: 255 57 63 80 83 86.

సివిల్ ఇంజనీరింగ్ I 255 56 57 64 66 68 69 70 71 80 82 84.

సివిల్ ఇంజనీరింగు II: 255 56 57 63 80 81.

సర్వేయింగు I: 255 56 57 63 80.

స్ట్రక్చరల్ ఇంజనీరింగు, డిజైన్ అండ్ డ్రాయింగు I: 263.

ఎస్టిమేటింగు, క్వాంటిటీ, సర్వేయింగు, అండ్ స్పెసిఫికేషన్సు: 255 56 57 63 80.

ఈ క్రింది నెంబర్లగల విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రచురింపబడుతాయి: 272 నుండి 218.

మెకానికల్ - ఇంజనీరింగ్

పూర్తిపరీక్ష: 290 93 95 96 97 318 19.

గణితం: 299 301 04 13 15 21 26.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్సు I: 292 299 303.

హైడ్రాలిక్సు I: 291 92 94 299.

హీట్ ఇంజన్లు: 291 92 94 99 301 02 03 05 08 12 20 21 22 23 26 27.

థియరీ ఆఫ్ మెషీన్సు I: 291 92 94 99.

ఫ్యుయల్సు, గ్యాస్, ప్లాంట్స్, అండ్ బాయిలర్సు: 291 92 94 99 301 9.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ I: 292 94 301 02 03 07 10 11.

మెటలర్జీ: 292 99 302 03 05 09.

మెషీన్ డ్రాయింగ్ మరియు డిజైన్ - I: 291 92 94 301 07 09 12 24 28.

వర్క్‌షాప్స్ I: 291 92 94 99 316 317 నంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 330 31 33.

గణితం: 332 37 39 40 41.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ - I: 332 343

హైడ్రాలిక్స్ — I: 332.

మెకానికల్ టెక్నాలజీ — I: 332 341.

ఇంజనీరింగ్ ఎలెక్ట్రానిక్స్: 337 39 నుంచి 42 44 46 47.

ఎలెక్ట్రికల్ మెషినరీ I: 332 35 36.

మెటలర్జీ: 332 37 43 44

ఇండస్ట్రియల్ ఎకనమిక్స్ మరియు అడ్మినిస్ట్రేషన్: 332 37 38 45.

ఎలెక్ట్రికల్ డిజైన్ డ్రాయింగ్ I: 332

వర్క్‌షాపు I: 332

టెలీ - కమ్యూనికేషన్ - ఇంజనీరింగ్

మొత్తం పరీక్షలో: 348 నుండి 350

గణితం: 351 52

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ I 351 52

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ I: 351 52

మెకానికల్ టెక్నాజీ: 351 52.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ: 351 52 54.

వైర్ కమ్యూనికేషన్ I (టెలిగ్రఫీ) 351 52

మెటలర్జీ: 351 52 55.

ఎలెక్ట్రికల్ డిజైన్ అండ్ డ్రాయింగ్ I: 351 నుండి 53.

ఇండస్ట్రియల్ ఎకనమిక్స్ అండ్ అడ్మిని స్ట్రేషన్-లేదు.

వర్క్‌షాప్స్ I: 351 352

పార్టు II

సివిల్ ఇంజనీరింగ్

ప్రథమశ్రేణి ఎవరూలేరు.

ద్వితీయశ్రేణి: 363.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ & థియరీ ఆఫ్ స్ట్రక్చర్సు II 358 నుండి 60 65.

హైడ్రాలిక్స్ & హైడ్రాలిక్ మెషినరీ: 359 61 64.

సర్వేయింగ్ II: 364.

ఇరిగేషన్: 364.

శానిటరీ ఇంజనీరింగ్: 364.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్: 359 62 64 67.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ డిజైన్ & డ్రాయింగ్ II: 364.

డిజైన్ & డ్రాయింగ్ (ఇరిగేషన్ అండ్ శానిటరీ ఇంజనీరింగ్): 364.

ప్రాజెక్టు: 364.

366 నంబరు ఫలితం తరువాత ప్రకటింపబడుతుంది.

మెకానికల్ ఇంజనీరింగ్

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి: 368 నుండి 70

హైడ్రాలిక్ మెషినరీ: 376 77 80

హీట్ ఇంజన్స్ II: 371 73 81

ఆటో మొబైల్ ఇంజనీరింగ్: 371 73

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ II: 371 72.

వర్క్‌షాప్ ప్రాక్టికల్ అండ్ మెషిన్ టూల్స్: లేదు.

థీరీ ఆఫ్ మెషిన్సు - II: 371.

ఇంజనీరింగ్ ఎకనమిక్స్: 371.

అప్లయిడ్ ఎలెక్ట్రానిక్స్- 371 74.

డిజైన్ అండ్ డ్రాయింగు - 371 73 నుండి 75 77 నుండి 79 82.

వర్క్‌షాపు II: 371

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు

ప్రథమ, ద్వితీయశ్రేణులు: లేదు.

మెకానికల్ టెక్నాలజీ II: 384 86 నుండి 88 90 నుండి 95.

హైడ్రాలిక్ మెషినరీ 389 నుండి 91 95.

ఎలెక్ట్రికల్ మెషినరీ II: 389 90.

ఎలెక్ట్రికల్ పవర్ I: 385 89 90

ఎలెక్ట్రికల్ పవర్ II: 390 93

వాటర్ పవర్ ఇంజనీరింగ్: 389 90

ఎలెక్ట్రికల్ మెజర్‌మెంట్స్: 389 నుండి 91

ఇంజనీరింగ్ ఎలెక్ట్రానిక్స్ II: 389 390

ఎలెక్ట్రికల్ డిజైన్ అండ్ డ్రాయింగ్ II లేదు.

వర్క్‌షాప్ II: 390

ఆంధ్ర విశ్వవిద్యాలయం వ్యవసాయ శాస్త్రంలో ఎం.యస్.సి.రిసెర్చి డిగ్రీ

వాల్తేరు, నవంబరు 9

ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ చారు శ్రీ టి. బి. దాశరథి బి. యస్. సి (అగ్రికల్చరల్) జి. వి. హెచ్., ఎమ్. ఎస్. సి డిగ్రీకి అప్లయిలని సిఫారసు చేశారు.

మాజీ జూనాగడ్ పాలకుడుగా కొత్త నవాబు

కరాచీ, నవంబరు 8

కథియవార్ (ఇండియా)లోని మాజీ జూనాగడ్ రాష్ట్రానికి కొత్తపాలకుడుగా నవాబ్ జాదా దిల్వార్‌ఖాన్ నియమింపబడ్డారు.

ఈయన తండ్రి నిన్న గుండెజబ్బుతో చనిపోయిన ఫలితంగా ఈయనకు యీ పదవి లభించింది.

దంత చికిత్సశాలలు

ఉడుపి (తంజావూరు), నవంబరు 8

ఆరు, 14 సంవత్సరాల మధ్య వయస్సుగల పాఠశాల బాలికలకు చికిత్స నిమిత్తం త్వరలో ప్రణాళికలో 500 ఉచిత దంత చికిత్సా కేంద్రాలను నెలకొల్పాలని ప్రభుత్వంనిర్ణయించినట్లు భారత ప్రభుత్వ దంత వైద్య సలహాదారుడు శ్రీ ఎస్. ఎస్. బేరీ నిన్న నిక్కడ తెలియజేశారు.

కృష్ణమేనన్ అస్వస్థత

న్యూయార్క్, నవంబరు 9

భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ జబ్బుగా వున్నారు.

కొద్ది రోజులుపాటు స్వదేశంలో ఉండి విశ్రాంతి తీసుకోవడానికై ఆయన నిన్న బయలుదేరి వెళ్ళిపోయారు. కాని జబ్బువల్ల ఈ ప్రయాణం వాయిదా వేసుకొన్నారు.

తీరి పరిస్థితి ప్రమాదకరంగా

రేడియో

బుధవారం, నవంబరు 11

విజయవాడ

357.1 మీటర్లలో (840 కిలో సై)

ఉదయము. 6-30 సుప్రభాత్, ప్రసార విశేషాలు, వాద్య సంగీతం, 6-40 భక్తిరంజని 7-0 తె. వా, 7-15 ఎమ్. జె. రావు: వీణ (హైం. రి), 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా: 8-15 హిం వా; మధ్యాహ్నము: 12-30 కార్మికులకు; 1-0 గానసుధ, 1-30 మైసూర్ టి. చౌడయ్య. వయోలిన్, 1-50 తె. వా; 3-30 వయోలా.నిలయ విద్వాంసుడు; 3-45 ఉ. పా విద్యార్థులకు (హైం. రి), సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు; 7-30 రేడియో వార్తావాహిని (హైం. రి), 7-40 లలిత సంగీతం నండూరి రామమోహనరావు, 8-0 దేవుని హత్య - నాటిక (మద్రాసునుండి రిలే), 8-50 నాదముని వ్యాండ్, 9-0 ఆం. వా, 9-30 సై. తాతయ్య క్లారినెట్, ఎ. రామస్వామి. వయోలా, కె. హనుమంతరావు. మృదంగం, ఎ. గోపాలం ఘటం, 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీటర్లలో (740 కిలో సై)

ఉదయము. 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-0 తె. వా, 7-15 ఎమ్. జె. రావు. వీణ, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా, 8-15 హిం వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 1-0 మహిళా సమాజం. 1-30 లయ విన్యాసం. నిలయ విద్వాంసులు, 1-50 తె. వా; 2-0 శాస్త్రీయసంగీత్ 2-10 ఉ.వా, 2-20 ఉ.పా.(ఉర్దూ), 3-45 ఉ. పా. విద్యార్థులకు, సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా, 6-15 నాటిక (ఉర్దూ) 7-0 తె. వా, 7-15 ఆదాన్ ప్రధాన్ 7-30 వార్తావాహిని, 7-40 బిరామ సంగీతం, 7-45 క్రీడాసమీక్ష (ఉర్దూ) 8-0 'బేవుని హత్య' నాటిక (మద్రాస్ నుండి రిలే), 8-50 సుగమ సంగీత్ 9-0 ఆం. వా, 9-15 ఉ. వా, 9-30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

42.02 మీటర్లలో (9140 కిలో సై)

ఉదయము: 6-30 సుప్రభాత్, మధ్యాహ్నము: 12-30 కార్మికులకు, 2-10 ఎస్. శ్రీరామశర్మ, యు. కృష్ణమూర్తి. వయోలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణ: మృదంగం, 3-45 ఉ. పా. విద్యార్థులకు, సాయంత్రము 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 వార్తా వాహిని, 9-0 ఆం. వా; 9-15 లలిత్ సంగీత్ - (విజయవాడనుండి రిలే), 9-30 ఎస్. ఎస్. శ్రీనివాసన్. వేణువు; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, నవంబరు 9

(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

బంగారం ధరలు

మేలిమి	పోట్లా	125	8 0
	మూస	124	8 0
	నవరసు	82	4 0
వెండి:	100 తులములు	206	0 0
	తులము	2	1 6

ధాన్యం ధరలు

24 నెంబరు		రు. 33	0 0
వంకసన్నాలు		32/- 32	8 0
12 నెంబరు		32	8 0
అక్కుళ్ళు		29-8-0 29	12 0
కుసుమ		29	8 0

బియ్యం ధరలు

24 నెంబరు		రు. 75	0 0
వంకసన్నాలు		74	0 0
12 నెంబరు		71	0 0
అక్కుళ్ళు		68-0-0 70	0 0
కుసుమ		66-0-0 69	0 0

అపరాల ధరలు

మినుములు 240 పౌ॥		54	0 0
కందులు		42/- 50	0 0
నల్లసెనలు (మాగాణి)		50/- 59	0 0
పచ్చసెనలు 280 పౌ॥		46/- 49	0 0
పచ్చసెనలు (మెట్టవి)		46/- 48	0 0
సెనగలు (దేశవాళి)		45	0 0
సెనగలు (పంజాబు)		37	8 0
ధనియాలు 26కుంచాలు		70/- 85	0 0
పులకలు		38/- 46	0 0
ఆముదాలు		44/- 46	0 0
పంచదార (పుయ్యూరు)		118	0 0
కొబ్బరికూనె డబ్బా		40	4 0
వెల్లుల్లి మణుగు		11	0 0
చెట్లెం ,,		6-8-0 7	8 0
మిర్చి ,,		35-0-0 36	0 0
నీరుల్లి ,,		2-8-0 2	10 0
చింతపండు (మ॥)		16-0-0 19	0 0
నువ్వులనూనె ,,		36	0 0
మేకిన పప్పు 177 పౌ॥			
జగ్గయ్యపేట		63	0 0
కోనాడ		64	8 0
,,		[illegible] 57	8 0
నూనె మణుగు		17	8 0
కేసు 160 పౌండులు		25	0 0
కొబ్బరికాయలు 1000 వాలిది		278/-	
,,		[illegible] 240	0 0
నంబులు 100		104	0 0
డిటో ఫారెస్టర్డ్		97	0 0
తవుడు 1 పట్టు		10	8 0
,, [illegible] పట్టు		13	0 0

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

బి. వి. యస్. సి; బి. యి; భాషా ప్రవీణ పరీక్షా ఫలితాలు

తిరుపతి, నవంబరు 8

1959 అక్టోబరులో జరిగిన పరీక్షలలో ఈ దిగువ నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైరి.

బి. వి. యస్. సి. పరీక్ష

(ప్రిలిమినరీ)

ప్రథమశ్రేణి లేరు.

ద్వితీయశ్రేణి 1 2

అనాటమి - I 3 నుండి 16

ఫిజియాలజీ (ప్రయోగ- కెమిస్ట్రీతో సహా) 7 8 10 17 నుండి 20 22 నుండి 30

అగ్రానమి 3 నుండి 6 11 12 31 నుండి 41

ద్వితీయ సంవత్సరము

ప్రథమశ్రేణి లేరు.

ద్వితీయశ్రేణి లేరు.

అనాటమి పా II లో 43 45 47 49 నుండి 51 56 నుండి 58 66 67.

ఫిజియాలజీలో 43 45 నుండి 47 49 52 నుండి 55 64 65 68 69.

హైజీన్‌లో 51 52 54 55 59 నుండి 64 70 నుండి 73.

పాథాలజీలో 46 48 నుండి 52 54 నుండి 63 65 74 76 నుండి 82.

తృతీయ సంవత్సరం

ప్రథమశ్రేణి లేరు.

ద్వితీయశ్రేణి 85 86.

పారాసైటాలజీ 83 84 88 నుండి 93 98 నుండి 103.

క్లినికల్ మెడిసిన్ 83 84 87 నుండి 90 94 95 106.

ఫార్మకాలజీ 83 84 87 91 92 94 నుండి 97 104 105

సర్జరీ 83 84 88 నుండి 93 98 నుండి 103.

న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ 88 నుండి 90 93 96 97 107 నుండి 113.

ప్రాచ్య భాషా పరీక్షలు

భాషా ప్రవీణ (ప్రిలిమినరీ)

పూర్తి పరీక్షలలో లేరు.

తెలుగులో 98 నుండి 100.

సంస్కృతంలో లేరు.

సైనల్

పూర్తి పరీక్ష లేరు

సంస్కృతం 101 మాత్రమే.

ఇంజనీరింగు పరీక్షలు

సివిల్ ఇంజనీరింగు-పార్టు I

పూర్తి పరీక్ష 1 మాత్రమే.

గణితం I. 4 6 7 10 14 నుండి 18 21 25 37 నుండి 39 48 49 51 70

గణితం II 25 27 44.

ఫిజిక్స్ 2 12 13 18 19 23 25 32 34 36 నుండి 38 45 48 49 53 54 57 నుండి 59 61 65 72.

కెమిస్ట్రీ 6 12 20 22 41 47 48 60 62 67.

అప్లయిడ్ మెకానిక్స్ I: 4 6 నుండి 8 17 26 నుండి 28 37 46 71

సివిల్ ఇంజనీరింగ్ I 6 9 10 13 నుండి 18 21 22 24 30 31 36 38 నుండి 40 43 44 49 50 55 56 59 64 65

మెకానికల్ ఇంజనీరింగు I మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ I 3 6 8 10 20 24 27 30 36 నుండి 38 42 43 46 59 70 71

గ్రాఫికల్ జామిట్రీ 5 7 9 24 26 నుండి 28 30 34 35 38 46 49 71

బిల్డింగ్ డ్రాయింగు. 7 14 24 26 28 30 38 41 46 48 49 68 నుండి 70 73.

మెషీన్ డ్రాయింగు: లేరు.

సర్వేయింగు: 9 15 21 28 63.

వర్క్-షాపు. 3 5 10 12 15 27 నుండి 29 32 35 36 48 69.

ఫస్టు ఇంజనీరింగు-పార్టు II

ప్రథమశ్రేణి లేరు.

ద్వితీయ శ్రేణి లేరు.

గౌరవ అర్హత లేకుండా ప్యాసైనవారు 81 మాత్రమే.

గణితం III 74 77 84 86 87 90 91 99 103 నుండి 105 108 109 111 113 114 116 117 122 127 129 133.

అప్లైయిడ్ మెకానిక్స్ 74 77 82 88 93 99 102 107 110 115 127 129 131 132 134.

సివిల్ ఇంజనీరింగ్ II: 74 77 82 84 89 98 101 106 108 125 128 129 131 134

మెకానికల్ ఇంజనీరింగు II: 74 77 84.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు II 74 77 84 85 90 93 95 120 130 131 133.

సర్వేయింగ్. 84 91 103 105

సివిల్ ఇంజనీరింగు, డ్రాయింగు 74 77 82 84 123.

మెషీన్ డ్రాయింగు 74 77 82 84 90 94 96 97 99 నుండి 101 103 105 108 112 116 నుండి 119 121 123 124 127 131 133

ఎస్టిమేటింగు 74 77 82 84.

వర్క్-షాపు 74 77 82 84 99 105 110 123

బి. యి. పార్టు I

సివిల్ ఇంజనీరింగు

పూర్తిపరీక్ష 138 143 144 147 149 150.

గణితం. 137 139 నుండి 141 145 146 148.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్ I. 136 137 146 152 159

హైడ్రాలిక్సు 140 145 146 148 159.

జీయాలజీ 136 139 145 146 148 152 155 157 నుండి 159.

సివిల్ ఇంజనీరింగ్ I. 136 137 139 నుండి 141 145 148 151 156 157.

సివిల్ ఇంజనీరింగు II 136 137 139 నుండి 141 145 146 148.

సర్వేయింగు I 136 137 139 నుండి 141 145 146 148 153.

స్ట్రక్చరల్ ఇంజనీరింగు, డిజైన్ అండ్ డ్రాయింగు I 136 137 139 140 145 146 148.

ఎస్టిమేటింగు, క్వాంటిటీ, సర్వేయింగ్ అండ్ స్పెసిఫికేషన్సు 136 137 139 నుండి 141 145 146 148.

మెకానికల్ ఇంజనీరింగు

పూర్తిపరీక్ష లేరు.

గణితం 160 162 164 165.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్సు I: 160 165 170

హైడ్రాలిక్సు 162 164 165

హీట్ ఇంజన్సు I 160 162 164 165 169

థియరీ ఆఫ్ మెషీన్సు 160 162 164 165 170

థ్యయిల్సు, గ్లాస్ ప్లాంట్సు అండ్ బాయిలర్సు 160 162 164 165.

ఎలక్ట్రికల్ టెక్నాలజీ 160 162 164.

మెటలర్జీ. 160 162 164.

మెషీన్ డ్రాయింగ్ అండ్ డిజైన్ I 160 162 164 165

వర్క్-షాపు 160 162 164 165.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు

పూర్తి పరీక్ష. 173

గణితం 172 174

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ 172

హైడ్రాలిక్స్. 172

మెకానికల్ టెక్నాలజీ: 172

మెటలర్జీ 172

ఇండస్ట్రియల్ ఎకనామిక్స్ అండ్ ఎడ్మినిస్ట్రేషన్: 172

ఎలెక్ట్రికల్ డిజైనింగ్ అండ్ డ్రాయింగ్. 172

వర్క్-షాప్స్. 172

బి. యి. డిగ్రీ-పార్టు II

సివిల్ ఇంజనీరింగ్

ప్రథమశ్రేణి. లేరు

ద్వితీయశ్రేణి. 175 177 181

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్సు అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్సు II. 176 178 180 188

హైడ్రాలిక్సు అండ్ హైడ్రాలిక్ మెషినరీ. 176 178 180 185 186

సర్వేయింగు II. 184 188 189.

ఇరిగేషన్: 176 178 180.

శానిటరీ ఇంజనీరింగు 176 178 180 188 190.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్: 176 178 180 184 187 188.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, డిజైన్ అండ్ డ్రాయింగ్ II. 176 178.

డిజైన్ అండ్ డ్రాయింగు III (ఇరిగేషన్ అండ్ శానిటరీ ఇంజనీరింగు) 176 178 180.

సెక్షనల్ వర్క్ ఇన్ డిజైన్ అండ్ డ్రాయింగు II & III: 176 178 180

ప్రాజెక్టు. 176 178 180.

మెకానికల్ ఇంజనీరింగు

ప్రథమశ్రేణి లేరు

ద్వితీయశ్రేణి 191 193.

హైడ్రాలిక్ మెషినరీ 192

హీట్ ఇంజన్లు II-192 197 199 202

ఆటోమొబైల్ ఇంజనీరింగు 192

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ II 196

వర్క్-షాప్ ప్రాక్టీసు అండ్ మెషీన్ టూల్సు. 192.

థియరీ ఆఫ్ మెషీన్సు - II. 192 195 196 198 200 201

ఇంజనీరింగ్ ఎకనామిక్సు 192 200 202.

అప్లయిడ్ ఎలెక్ట్రానిక్సు 192 198

డిజైన్ అండ్ డ్రాయింగు - II 192 202.

వర్క్-షాప్స్ II. 192 మాత్రమే.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు

ప్రథమశ్రేణి. లేరు.

ద్వితీయశ్రేణి లేరు.

ఎలక్ట్రికల్ మెషీన్ II 205 206

ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్సు II 205 207

ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షా ఫలితాలు

హైద్రాబాద్, నవంబరు 9

1959 [illegible]

పంచాయతీ ఎన్నికల ఫలితాలు

గన్నవరం, నవంబరు 9

గన్నవరం తాలూకా మేడూరు పంచాయతీకి శ్రీయుతులు యలమంచిలి వెంకట సుబ్బారావు (అధ్యక్షులు), మీరంకి గుర్నాథం, జొన్నలగడ్డ రామస్వామి, కూకావ్యుల బాబూ, కొండవేటి సుబ్బయ్య, తిలకటూరి వీరయ్య, సిద్దిల బసవయ్య, శ్రీ మ॥ పుప్పుల సూర్యకాంతిమ్మ, శ్రీ ఉప్పుడిశెట్టి అంజయ్య (స్వ) గార్లు ఎన్నికైనారు.

కానూరు

విజయవాడ తాలూకా కానూరు పంచాయతీకి శ్రీ సభ్యురాలుగా శ్రీమతి పండంనేని ధనమ్మ, అధ్యక్షులుగా, శ్రీ దేవభక్తుని వెంకటేశ్వరరావు గార్లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

క్రాప

తెనాలితాలూకా క్రాప పంచాయతీకి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

శ్రీయుతులు కోగంటి సూర్యనారాయణ (అధ్యక్షులు), కుర్రా సీతారామయ్య (ఉపాధ్యక్షులు), మాదల అంజయ్య, డొక్కు రామయ్య, తలశిల నాగేశ్వరరావు, గరికపూడి శేషయ్య, క్రాప దేవదాసన, శ్రీమతి కనకి మేడల సీతారాయమ్మగార్లు

వీరవల్లి పంచాయతీ సమితి ప్రారంభోత్సవం

వీరవల్లి, నవంబరు 6

కృష్ణాజిల్లా వీరవల్లి పంచాయతీ సమితి ప్రారంభోత్సవం కృష్ణాజిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ శర్మగారి అధ్యక్షతన నేడు జరిగింది.

ఉదయం పంచాయతీ సమితి ఆఫీసు వద్ద సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వి. కె. రామబ్రహ్మంగారి జాతీయ పతాకావిష్కరణలో కార్యక్రమం ప్రారంభమయింది అనంతరం పంచాయతీ అధ్యక్షులు, ఉద్యోగబృందము, హైస్కూలు బాల బాలికలు పెద్దలతో కలిసి ఊరేగింపు జరిగింది. అనంతరం గ్రామ పారితోష్య కార్యక్రమం అమలుజరుపబడింది.

ఈ సందర్భంలో 1800 మంది పేదలకు అన్నదానం చేశారు. సాయంత్రం శ్రీ ఎ. వి. కె. రామబ్రహ్మంగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లా వ్యవసాయశాఖాధికారి ప్రారంభోపన్యాసం చేశారు. సమితి ఉపాధ్యక్షులు శ్రీ మానికొండ సుబ్బారావు, సమితి వీర్వడ్డంతో వచ్చిన మార్పులను గురించి, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల పాత్రనుగురించి ఉపన్యసించారు.

అనంతరం శ్రీ లింగంనేని పెద్ద కుటుంబరావుగారు రేపు గతానుభవాలను గురించి ముచ్చటించారు. శ్రీ శనగల విశ్వనాథరెడ్డిగారు ఉద్యోగబృందానికి సలహాలనిస్తూ మాట్లాడారు

బందరు

బందరు ఆంధ్ర జాతీయ కళాశాల విద్యార్థిసంఘంఆధ్వర్యాన వికృతాబ్ద సమితి 14 వ వార్షికోత్సవం అక్టోబరు 24 న జరిగింది. ఈ సభకు శ్రీ ధారవత్తుల కుటుంబరావుగారు అధ్యక్షత వహించారు పలువురు వక్తలు సమితి చరిత్రపై ప్రసంగించారు

క్షలలో ఈక్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

బి. యస్. సి. (అగ్రికల్చర్)

పార్టు I

ఈ క్రిందివారుపరీక్షకు పూర్తిచేసినవి: 4 6 7 10 11 14 నుండి 18 20 21 23 నుండి 35 37 38 39 41 నుండి 45.

ఈ క్రిందివారు వారి నెంబర్ల కెదురుగా ఉల్లేఖించిన విషయాలలో మాత్రము ఉత్తీర్ణులైరి.

ఎగ్రికల్చర్ కెమిస్ట్రీ: 1

ఎగ్రానమి, ఎగ్రికల్చరల్ బోటనీ, ఎగ్రికల్చర్ కెమిస్ట్రీ, ఏనిమల్ హస్బెండ్రీ 2

ఏనిమల్ హస్బెండ్రీ 3

ఎగ్రికల్చరల్ కెమిస్ట్రీ: 5

ఎగ్రికల్చరల్ బోటనీ, ఎగ్రికల్చరల్ కెమిస్ట్రీ: 8

ఎగ్రికల్చరల్ బోటనీ. 9

ఎగ్రికల్చరల్ కెమిస్ట్రీ, ఏనిమల్ హస్బెండ్రీ. 12

ఎగ్రానమి, ఎగ్రికల్చరల్ ఇంజనీరింగు. 13

బి. యస్. సి. (అగ్రికల్చర్)

పార్టు - II

పరీక్ష పూర్తిగా ప్యాసైనవారు 46

పరీక్ష పూర్తి చేసినవారు. 47 49 నుండి 69.

ఎగ్రికల్చరల్ బోటనీ, ఎగ్రికల్చరల్ ఇంజనీరింగు. 48.

బి. (టెక్నాలజీ) ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణులైనవారు 1 2 4

ఈ క్రింది విషయాలలో ప్యాసై పరీక్ష పూర్తి చేసినవారు

ఇంగ్లీషు కాంపోజిషన్ 7 8

గణితం 9 నుండి 17

ఇంట్రడక్షన్ టు బోటనీ, గణితం 5

గణితం, ఫిజిక్స్ 6

బి. (కెమికల్ టెక్నాలజీ)

ద్వితీయ సంవత్సరం

ఉత్తీర్ణులైనవారు 18 నుండి 20

గణితంలో ప్యాసై పరీక్ష పూర్తి చేసినవారు. 21 నుండి 27 29.

నల్లగొండ జిల్లా హైవేస్ కార్మికులపై అధికారుల దర్బార్

జారీ అయిన ఉత్తర్వులనే అమలు జరపడంలేదట

నల్లగొండ, నవంబరు 7

నల్లగొండజిల్లా హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. ధర్మభిక్షంగారు నేడొక ప్రకటన చేస్తూ హైవేస్ అధికారులు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులనే అమలు చేయడంలేదని, హైవేసు పనివారల సమస్యలను త్వరగా పరిష్కరించకపోతే ఇబ్బందులు గురించి ఆలోచించవలసి వుంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించాము

అందులో యిలా వుంది

"20, 30 సంవత్సరములనుండి రోడ్లను కంకర పాపలాగ కాపాడుచున్న గ్యాంగుమేనులను డంబరు రోడ్డు మార్చుటము కారణముగా, ఆరుగురు కూలీలకు 4 గురిని ప్రతి గ్యాంగు నుండితొలగించినారు అలాగే వయసు పోరిన ముసలులు పనిచేయజాలని డాక్టరు సలహాపై తొలగించబడినవారు కొందరున్నారు

వీరంతా తొలగించబడి ఏడాది, ఏడాదిన్నర కావస్తున్నది. వీరుగాక సర్వీసు కాలములోనే మరణించినవారి కుటుంబాలకు గ్రాట్యూటీ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వము పైనున్నది. ఇప్పటివరకు భువనగిరి సర్కిలిజన్ ఆఫీసునుండి 35 మందికి తప్ప జిల్లా అంతటి బిల్లులు శాంక్షన్ పైనున్న డివిజన్ ఆఫీసునుండేపంపించబడలేదు. ఈసందర్భంలోఖమ్మంజిల్లా దరఖాస్తులు యూనియన్ పక్షాన విజ్ఞప్తులు పంపించబడినవి అయినా అధికారులు శ్రద్ధతీసుకోలేదు.

ఇవిగాక డాంబరు రోడ్ల నిర్మాణ సందర్భంగా కొందరు కార్మికులను 40, 50 మైళ్ళదూరానికి బదిలీచేశారు. వారిని లేక తత్సమీప గ్రామాల సమీపాన వేయాలన్న సభ్యుల మూడేళ్ళుగా పరిష్కరింపబడకుండా ఉంది.

ఎంతోమంది ఉద్యోగులు చూపిస్తానని జీతాలతో గ్రామాలు వదలి దూరాన ఉండలేక ఉద్యోగాలు వదలుకున్నారు.

ప్రభుత్వం అంగీకరించిన గ్రాట్యూటీ సకాలములో చెల్లించుపోవటం అలా వుంచి, ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా కల్పించిన పర్మనెంటు పనులను అధికారులు కాంట్రాక్టర్ల అమలులో పెట్టడంతేలు హైవే, గ్యాంగు కూలీలను నానా యిబ్బందులు పెట్టి జరిమానాలు వేస్తున్నారు.

వివిధ యూనియన్లలో రావలసిన గ్రాట్యూటీని వెంటనే చెల్లించాలి, ఇంతవరకు యింజన్ డ్రైవర్లు, ఫైర్‌మెన్‌లకు రు 6 లు కక్షుపుత్తిమ్మం యితర జిల్లాలలోవలె చెల్లించాలి. సెలవులు అంటూ ఒకేతీరున అమలు జరుగునట్లు చూడాలని, క్రమబిరుద్ధముగా వ్యవహరిస్తున్న టి. ఓ. లపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ప్రభుత్వము వెంటనే జోక్యము కలిగించుకొని పరిష్కరించుటకు పూనుకోనట్లయితే నల్లగొండజిల్లా హైవేస్ యూనియన్ రేపు న్యాయమైన హక్కుల సాధనకై సమ్మెకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాను"

విజయవాడలో సోవియట్ విప్లవదినోత్సవం

విజయవాడ, నవంబరు 8

నల్లపైరెండవ సోవియట్ విప్లవ వార్షికోత్సవంనాడు ఇక్కడ 25 వ వార్డులోని పైజాం పాకలపట్టు స్థానిక కమ్యూనిస్టు నాయకులు శ్రీ శిరపు అప్పారావుగారు ఎర్రజెండా ప్రర్శించారు ఆ సందర్భంలో ఫలహారాలు పంచిపెట్టారు.

సోవియట్ విప్లవ ప్రాముఖ్యాన్ని, సోవియట్ సాధించిన విజయాలనూ శ్రీ అప్పారావుగారు వివరించారు. పన జేరులోకూడా కార్మికకర్షకులు సమైక్యతతో సుఖమయ సమాజాన్ని సాధించుకోటంకోసం కృషి చేయాలన్నారు

పైలర్ ఓంకార్‌సింగ్ మరణం

గుంటూరు, నవంబరు 7

గుంటూరు గవర్నమెంటు జనరల్ హాస్పిటల్‌లో పైలర్ రాజపుట్ ఓంకార్ సింగ్‌గారు లివర్ జబ్బుచే మొన్న అకాల మరణం చెందారు

క్షయన గుంటూరులో పైలర్స్ యూనియన్‌ను స్థాపించి అనేక సంవత్సరాలుగా సేవచేశారు. 1946 లో ఫ్రాంగారు కార్మికుల సమ్మెసందర్భంలో కారాగారవాసం కష్ట సహనవించారు. గుంటూరు పైలర్స్ యూనియన్ వారు సమావేశమై వారి పరిణామానికి సంతాపం తెలియపర్చారు. ఈ సందర్భంలో గుంటూరులోని అన్ని కార్మిక సంఘాలు పాల్గొనేశారు. (బి. కే.)

మండపేట

[illegible] వైద్యసంఘం ద్వితీయ సమావేశం నిమిత్తం శ్రీ గొట్టుముక్కల సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతన దీపావళి [illegible]

రాష్ట్ర బాడ్‌మింటన్ పోటీ సెలెక్షనులు

ఏలూరు, నవంబరు 3

బాలీకు బాల్ బాడ్ మింటన్ ఆటలపోటీలు డిసెంబరు 24 నుండి 30 వరకు భీమవరంలో జరుగు సందర్భమున ఆంధ్ర రాష్ట్ర బాల్ బాడ్ మింటన్ ప్రముఖులు, శ్రీమతులు, పట్టణ జిల్లాలు నిర్ణయించునిమిత్తం తేనుకులలో నవంబరు 21, 22 తేదీలలో పోటీలు జరుగులాయి కావున ఆహ్వానితులు తప్పక హాజరుకావలెనని, అట్లు రానిచో వారు రాష్ట్ర జట్టునందు పాల్గొనుటకు వీలులేదని ఆంధ్రరాష్ట్ర బాల్ బాడ్‌మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ యస్. నరసింహారావు గారు తెలియజేస్తున్నారు.

హైదరాబాద్ అభ్యుదయ కళాసమితి వక్తృత్వ, వ్యాస రచనల పోటీలు

హైదరాబాద్, నవంబరు 2

స్థానిక అభ్యుదయ కళాసమితి వారు నవంబరు 30 న జరుపనున్న గురజాడ జయంత్యుత్సవమును పురస్కరించుకొని ఉన్నతి పాఠశాలలకు, కళాశాలలకు, ఇతరులకు వక్తృత్వ, వ్యాసరచన, పాటలపోటీలను అక్టోబరు 17, 18 తేదీలలో నిర్వహించారు

వాటిలోకొందరు ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రత్యేక బహుమతులు పొందారు.

ఈ బహుమతులు నవంబరు 30 న గురజాడ జయంత్యుత్సవము నాడు యిస్తారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మిక సంఘం నుండి జి.వి.ఎన్. నాయుడుతొలగింపు

విజయపురి, నవంబరు 6

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ లేబరు యూనియన్ సాధారణ కార్యదర్శి శ్రీ మోటూరి పరంధామయ్యగారిలా తెలియజేస్తున్నారు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ లేబరు యూనియన్‌లో శ్రీ జి. వి. యన్. నాయుడుగారు ఆర్గనైజర్‌గా జనవరి నుండి నియమించబడి పనిచేస్తున్నాడు కాని అతను యూనియన్ పేరుతో వ్యవహరిస్తూనే, వేరే స్వంతంగా కార్మికులను మోసగించి అక్రమ వసూళ్ళకు పూనుకున్నాడు. అందుమీదట జూలైనెలలో విచారించి ఆయనను యూనియన్ నుండి తొలగించాము.

కాని తర్వాత కూడా నాయుడుగారు యూనియన్ పేరుతోనే వ్యవహరిస్తూ యథాప్రకారం అక్రమ వసూళ్ళను సాగిస్తూనే వచ్చారు. ప్రాజెక్టు అధికారులకు, పి. యల్ ఓ కు కూడా వ్రాతపూర్వకంగా రిపోర్టు చేశాము

కాబట్టి కార్మికులకు తప్పుడు నాయుడు వల్ల మోసపోవద్దనీ, నాయుడు చేసే పనులకు యూనియన్ ఎలాంటి బాధ్యతి వహించదనీ కార్మికులకు, ప్రాజెక్టు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

విశాఖజిల్లా వెనుకబడిన జాతుల సంఘ సమావేశం

విశాఖపట్నం, నవంబరు 6

విశాఖజిల్లా వెనుకబడిన తరగతుల సంఘ కార్యవర్గ, కార్యకర్తల సమావేశము నిన్న యిక్కడ జరిగింది

రాజ్యాంగ నిబంధనల ప్రకారము పుట్టుకనుబట్టి సంఘములో తరతరాలుగా అణగద్రొక్కబడిన కులాలనే వెనుకబడిన తరగతులుగా పరిగణించడం న్యాయసమ్మతమని లోగడ జూలైలో ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘ మహాజనసభ ఆమోదించింది. ఆ తీర్మానమును అనుసరించి తీర్మానించారు.

విజయవాడ హోటల్ కార్మికుల తొలగింపు

విజయవాడ, నవంబరు 8

విజయవాడలో శ్రీ [illegible] కాఫీహోటల్ యజమాని గత రెండు 22 వ లేదీన సంవత్సరం మొదలు నాలుగు సంవత్సరముల నరకూ సర్వీసు కల్గిన ఏడుగురు కార్మికులను అక్రమముగా తొలగించారు.

తమ కష్టాలను పోగొట్టుకొనుటకు గాను కార్మికులు యిటీవల హోటల్ వర్కర్స్ యూనియన్‌లో చేరారు. ఆ సంగతితో ఈ 7 గురు కార్మికులను యజమాని తొలగించారు యూనియన్ జరిపిన సంప్రదింపులు విఫలమయ్యాయి

విజయవాడలో సహకార వారం

విజయవాడ, నవంబరు 4

అఖిలభారత సహకార జనుల విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో రెండు రోజుల పాటు జరుగు మొదటి రోజు సభకు శ్రీ వెంపటి పురుషోత్తం, ఎం.ఎల్.సి గారు, రెండవరోజు సభకు శ్రీ ఈడుగంటి బాలవీరరాఘవయ్యగారు అధ్యక్షత వహించారు

విజయనగరం

విజయనగరం యువజన యూనియన్ వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది 72 గురు హాజరయ్యారు ఈ క్రింది వారితో నూతన కార్యవర్గం ఎన్నికయింది. శ్రీ కర్రి [illegible] (అధ్యక్షులు), [illegible] (కార్యదర్శి), [illegible] నారాయణ (ఉపాధ్యక్షులు), [illegible] ఆదినారాయణ (కార్యదర్శి), మరికొందరు సభ్యులు.

డాక్టరుడిగ్రీపొందండి!

ఇంటివద్దనున్నప్పుడు పోస్టల్‌కోర్సు ద్వారా ప్రత్యుత్తరిస్తూ కాలేజీనుండి డిప్లొమా పొందుగలరు ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి

INDIAN HOMEOPATHIC COLLEGE,
(VAV) JULLUNDUR CITY

Authorised Agents for
NELLORE, GUNTUR, KRISHNA & WEST GODAVARY
UNDERWOOD - TYPE WRITERS
SALES & SERVICE
AKELLA BROS.,
Besant Road, VIJAYAWADA-2.

'టైగర్'
తామర మందునకు
ప్రశంసలు

(1) క్లీవ్‌లాండ్, ఓహియో అమెరికా డే 12/1959
నేను మామూలుగాన్న యీ మందు అద్భుతంగా పని చేసింది
—మిస్ యల్ జె కె.

(2) కొలాబా, బొంబాయి, జూన్ 10/1959.
నా తామర మాయమైంది. అదే నా మిత్రులతో చెప్పాను.
—మిసెస్ పి

(3) చర్చిగేట్, బొంబాయి, మే 31/1959
అద్భుతం. పక్షమును చెడగొట్టదు —మిస్టర్ వి బి

డి యల్. అమోర్ (ప్రయివేట్) లిమిటెడ్, "సెసిల్‌

ఆంధ్రప్రదేశ్‌కు ఒకే తంతి-తపాలా సర్కిల్

త్వరలో కర్నూలు-హైద్రాబాద్ లీనీకరణ జరుగుతుందని ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాద్, నవంబరు 8

ఆంధ్ర దేశంలోని రెండు తంతి తపాలా మండలాలను అనగా కర్నూలు, హైద్రాబాద్‌లను విలీనీకరణ చేసి మొత్తం రాష్ట్రానికంతకూ ఒకే ఒక తంతితపాలా మండలం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

హైద్రాబాద్‌లోని తంతి తపాలా శాఖ ఆరవ ఆటల పోటీల సందర్భంలో బహుమతి ప్రదానోత్సవానికి అధ్యక్షత వహించుతూ శ్రీ సంజీవరెడ్డి వైవిధంగా అన్నారు

తంతి తపాలాశాఖ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచే దృష్ట్యా ఈ లీనీకరణను సాధ్యమైనంత త్వరలో చేయాలని అన్నారు. ఆటల పోటీల గురించి మాట్లాడుతూ వివిధ శాఖలకు ఇదేవిధంగా ప్రతిసంవత్సరం ఆటల పోటీలు జరపటంద్వారా ఒకే శాఖలో పనిచేస్తున్న వారందరూ ఒకచోటికు రావడం ఒకరి నొకరు పరిచయం చేసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలో జరుగనున్న అఖిలభారత తంతి తపాలా ఆటల పోటీలలో హైద్రాబాద్ జట్టు పాల్గొని అనేక బహుమతులను సంపాదించి కీర్తిప్రతిష్ఠలు తీసుకురాగలదని ఆశిస్తున్నట్లుగా తెలియజేశారు.

హైద్రాబాద్ మండలం తంతి తపాలాశాఖ డైరెక్టరు శ్రీ శివానంద రావుగారు అంతకుముందు మాట్లాడుతూ తంతితపాలా ఉద్యోగులు ఆటలలో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలియజేశారు.

విశాఖపట్నంలో తెలుగులిపి సంస్కరణ సంఘ సమావేశం

హైద్రాబాదు, నవంబరు 8

తెలుగులిపి సంస్కరణ సంఘం సమావేశం నవంబరు 16, 17, 18 తేదీలలో, వాల్తేరులో శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి అధ్యక్షతన జరుగుతుందని సంఘ కార్యదర్శి శ్రీలక్ష్మణ శాస్త్రిగారు తెలియజేస్తున్నారు.

ఈ సమావేశంలో పలువురు కోవిదులు, పండితులు లిపి సంస్కారంపై వెలిబుచ్చిన అభిప్రాయాలనూ, సూచనలనూ చివరిసారిగా పరిశీలింపబడుతాయి ఈ సమావేశానంతరము సంఘంవారు తుది నివేదికవ్రాయటానికి ఉపక్రమిస్తారు.

STAR BRAND SODA WATER BOTTLES

the bottles known for quality

NATIONAL GLASS BOTTLE CO
7/8 BOTAWALA BLDG., HORNIMAN CIRCLE BOMBAY 1

IN THE HIGH COURT OF JUDICATURE A. P. HYDERABAD
(Appellate Jurisdiction)
C. M. A. No. 390 of 1958
against
E. A. No. 137 of 1958
on the file of Sub-Court, Tenali,
Appellant :—
Edara Venkatappayya
Vs
Respondent —
Mandava Raghavayya

Take notice that an appeal from the above order has been presented by the above named appellant and registered in this court, and if you intend to defend the same you must enter an appearance in the court and give notice thereof to the appellant or to his advocate within 30 days of service of notice upon you.

If no appearance is entered on your behalf by yourself, your advocate or some one by law authorised to act by you in appeal, it will be heard and decided in your absence

(By order of Court)

B. BHEEMARAJU,
Advocate for appellant,
Hyderabad, 27-10-59

ప్ర. సో. పార్టీ రాజకీయ తీర్మానం

బొంబాయి, నవంబరు 8

కాంగ్రెసుతో సహకరించే అవకాశాలు తమపార్టీకిలేవని స్పష్టంచేస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ తన రజతోత్సవ సమావేశంలో నేడు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

"విధానాలపైనా వాటిని అనుసరించడంపైనా విభేదాలున్నంతకాలం కాంగ్రెసుతో ప్రజాసోషలిస్టుపార్టీ సహకరించడం కుదిరిన శక్తులను బలపరచడమే కాగలదని, ప్రజల నిస్పృహను తీవ్రతరం చేయడమే కాగలదనీ" ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

జాతీయ కార్యవర్గం మొదట తయారుచేసిన తీర్మానంలోవున్న ఈక్రింది మాటలను తరువాత తీసివేశారు: "విధానాల విషయంలో విభేదాలు చాలవరకు తగ్గిపోయినప్పటికీ వాటిని అధులు ఆశించే సందర్భంలో పూర్వం వున్న భేదం అలాగే కొనసాగుతోంది."

తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడానికి ముందు కాంగ్రెసుతో సహకారం విషయమై వున్న పేరాను తొలగించాలన్న సవరణ 419 - 302 వోట్లతో నిరాకరింపబడింది.

పదిగంటల భగ్న అనంతరం తీర్మానం చివరికి ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు నీరోధక పార్టీఅంటూ వర్ణించే మరొక వాక్యం కూడా తీర్మానంలో పేర్కొబడింది. కార్యవర్గం మొదట రూపొందించిన తీర్మానంలో "స్వతంత్రపార్టీ" పేరును ఉదహరించకుండా "ఒక నూతనపార్టీ" అని పేర్కొన్నారు. స్వతంత్రం అనే పేరు ఆ పార్టీ అధోగతిలోవున్న లక్షలాది ప్రజలు సమాన స్వాతంత్ర్యాన్ని సాధించుకోవడానికి అడ్డుపడుతున్నదని వుల్లేఖించారు.

కమ్యూనిస్టుపార్టీని గురించి ఆ తీర్మానం విచారంతూ ఆ పార్టీ దేశానికి అనేకపార్శ్వ ద్రోహం చేసిందనీ, అందువలన దానితో తాము సహకరించే సమస్యే లేదని తెలిపింది.

ఆ తీర్మానంలో కార్యక్రమానికి సంబంధించిన ఈ క్రింది అంశాలున్నాయి.

రైతులకు రుణాలు మంజూరు చేయడంద్వారా, మంచిబిత్తగాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు సరఫరా చేయడం ద్వారా వ్యవసాయోత్పత్తిని పెంపొందించాలి. స్వచ్ఛందంగా సహకార వ్యవసాయ క్షేత్రాలను స్థాపించుకొనేందుకు రైతులను ప్రోత్సహించాలి. యే డాదికి కనీసం ఒక లక్ష గ్రామాల చొప్పున సేవాసహకార సంఘాలను నెలకొల్పాలి.

భూ కమతాలకు పరిమితిని నిర్ణయించాలనీ, అదనపు భూమిని పేదలకు పంచిపెట్టాలనీ కూడా ఆ తీర్మానంలో కోరారు. న్యాయ నిర్వహణ శాఖను కార్యవర్గంనుండి దేశమంతటా వేరుపరచాలనీ, లంచగొండితనాన్ని నిర్మూలించడానికి కొన్ని సంఘాలను నెలకొల్పాలనీ కూడా కోరారు.

ఏడవ చేనేత సప్తాహం

జనవరి 10 నుండి ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 8

అఖిలభారత ఏడవ చేనేత సప్తాహం జనవరి 10 వ తేదీనుండి ప్రారంభమవుతుంది

ఈ వారోత్సవ సందర్భంలో చేనేత వస్త్రాలకొత్తరకం మగ్గాల ప్రదర్శన, నేతవృత్తిలో పోటీల నిర్వహణ, చేనేతవస్త్రాల విక్రయం మొదలగు కార్యక్రమాలు రాష్ట్రంలో నిర్వహింపబడుతాయి.

చేనేత పరిశ్రమ దేశఆర్థిక రంగంలో నిర్వహిస్తున్న ప్రముఖ పాత్రను ప్రజల దృష్టికి తీసుకొనివచ్చి ఈ వృత్తికి ప్రోత్సాహ మివ్వడం ఈ సప్తాహ లక్ష్యం

జనవరి 18 వ తేదీ "పట్టువస్త్రాల దినం" జరపడం ఈ సారి జరిగే సప్తాహంలోని విశేషాంశం

జంటనగరాల కార్పొరేషన్ల లీనీకరణ

సికింద్రాబాద్ కాంగ్రెసు సభ్యుల వైఖరి

హైద్రాబాద్, నవంబరు 8

హైద్రాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్ల లీనీకరణను వ్యతిరేకిస్తూ సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించినప్పటికీ కార్పొరేషన్‌లోని కాంగ్రెసు సభ్యులు వీలైనంత హెచ్చు లాభపాటిగా ప్రభుత్వంతో తెరవెనుక బేరమాడుతున్నారని తెలుస్తోంది.

రెండు కార్పొరేషన్లనూ విలీనీకరణ చేయాలని ప్రభుత్వాధిపతులు చాలా కాలంగా బహిరంగంగానే చెబుతున్నప్పటికీ గత రెండేళ్ళుగా సికింద్రాబాద్ కార్పొరేషన్ ఈ లీనీకరణను వ్యతిరేకిస్తున్నది. ప్రధాని నెహ్రూ ఆశీర్వాదంతో ప్రభుత్వం ఇప్పుడు ఈ లీనీకరణ పథకాన్ని అమలు జరపడానికి దృఢనిశ్చయంతో బయలుదేరేసరికి కార్పొరేషన్ కాంగ్రెస్ సభ్యులు ప్రచారంకోసం ఒక తీర్మానంద్వారా లోతోపల సాధ్యమైనంత ఎక్కువ రాబట్టి లీనీకరణకు అంగీకరించడానికి తయారవుతున్నారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ప్రత్యేకతను ఎంతవరకు నిలబెట్టడానికి వీలైతే అంతవరకు నిలబెట్టడానికి యత్నిస్తున్నారు. సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్‌గా ఉంటే ఒక మేయరుపదవి, డిప్యూటీ మేయరుపదవి, అధికార లాంఛనాలు అన్నీ ఉంటాయి. రెండూ లీనీకరణ చేస్తే అవిపోతాయి. అందుచేత వీరు పెడుతున్న బేరాలు ఇవి:

సికింద్రాబాద్‌కు శాశ్వతంగా డిప్యూటీ మేయరుపదవి యివ్వాలి. సంవత్సరం విడిచి సంవత్సరం లేదా మూడుసంవత్సరాల కొకసారి మేయరు పదవి యివ్వాలి. సికింద్రాబాద్‌లో కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయంగాని, లేదా అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంగాని నెలకొల్పాలి. అన్నిటికంటే ముఖ్యంగా సికింద్రాబాద్ ఆదాయమంతా సికింద్రాబాద్‌లోనే ఖర్చుపెట్టాలి. ఈ అన్నికోర్కెలు అసమంజసమైనవి కావని ఇక్కడ భావించుతున్నారు. లీనీకరణముందు తెలంగాణా ఏవిధంగా కోరిందో ఆ విధంగానే కొన్ని హామీలు కోరుతున్నారు.

కాంగ్రెసు కార్యకర్తలు, మంత్రులు సికింద్రాబాద్ కార్పొరేషన్ సభ్యులను పిలిచి సంభాషణలు జరుపుతున్నారు. కొన్ని హామీలతో సికింద్రాబాద్ కార్పొరేషన్ కాంగ్రెస్ సభ్యులు లీనీకరణకు అంగీకరించవచ్చునని ఇక్కడ ఆశించుతున్నారు.

(వి. వి.)

సరిహద్దు వివాదం

తుదిముసాయిదా తీర్మానానికి కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 8

భారత-చైనా సరిహద్దు వివాదంపై తుది ముసాయిదా తీర్మానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం నేడు ఆమోదించింది ఈ తీర్మానం ఈ నెల 10 వ తేదీనుండి మీరట్‌లో సమావేశంగానున్న పార్టీ జాతీయ సమితిలో చర్చకు వస్తుంది.

పార్టీ అధికార నిర్ణయానికి భిన్నంగా ప్రకటనచేసిన మహారాష్ట్ర పార్టీ కమిటీ ప్రవర్తనపైకూడా కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కార్యవర్గం సరిహద్దు సమస్యను గూర్చి నేటి రోజల్లా చర్చించింది. ఎజెండాలోని మిగతా అంశాలేవ దేశ రాజకీయ పరిస్థితి, కేరళ ఎన్నికల్ని గూర్చి చర్చించేందుకు కార్యవర్గం తిరిగి రేపు సమావేశమవుతుంది.

ధ్రువమండలంలోనికి అమెరికా ఉపగ్రహం

ఏడవ "డిస్కవరర్" లో రహస్య గోళి

వెండన్‌బర్గ్ విమానశాఖ కేంద్రం (కాలిఫోర్నియా), నవంబరు 8

ధ్రువమండలంలోనికి, ఏడవ "డిస్కవరర్" అను ఉపగ్రహమును నిన్న జయప్రదంగా అమెరికావారు పంపించారు. ఈ ఉపగ్రహమునుండి, ఈనేళ "ఒక రహస్యగోళి"హలో నాయు పద్ధ బయల్దెరుతుంది. ఈ రహస్య గోళిలో ఏ జాతి జంతువులు లేవని, విమానశాఖ నేడొక ప్రకటన చేసింది.

ఏడవ "డిస్కవరర్" భూమి చుట్టూ, ప్రథమ పరిభ్రమణ యించుమించుగా పూర్తి అయ్యే సరికిఅలాస్కా ప్రాంతంలో రేడియోస్టేషన్లు "డిస్కవరర్" సిగ్నల్లను అందుకున్నాయి.

ఏడవ "డిస్కవరర్" రెండు దశలగా అంతరిక్షంలోకి పంపింపబడింది మొదటిదశలో థార్ రాకెట్ వదలబడింది. రెండవ దశలో 300 పౌన్లు బరువుగల "రహస్య గోళి" వున్న 19 అడుగుల ఉపగ్రహం రాకెట్‌లోంచి విడుదల అవుతుంది. ఈ 'రహస్యగోళాన్ని' ఉపగ్రహాన్ని లాకీహీడ్ విమాన ఫ్యాక్టరీవారు నిర్మించారు. ఈ ఉపగ్రహం భూమిచుట్టూ 90 నిమిషాలకొకసారి తిరుగుతుంది.

ఏడవ, ఆరవ "డిస్కవరర్‌లలో" పంపిన "గోళీలు" లభ్యం కాకపోవడానికి కారణం, వాటి నిర్మాణంలో కొన్ని తప్పులు జరిగాయని, ఆహారపాటును ఏడవ "డిస్కవరర్"లో పంపిన 'రహస్యపుగోళ'లు సరిచేయబడినవని తాము భావిస్తున్నట్లు అధికార్లు చెప్పుతున్నారు

పంచాయతీ సమితులు

నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుల విజయాలు

హైద్రాబాదు, నవంబరు 8

నల్లగొండజిల్లాలోని దేవరకొండ, చింతపల్లి పంచాయతీ సమితులకు కమ్యూనిస్టుపార్టీ బలపరచిన అభ్యర్థులు ఎన్నికైనారు. నకిరికల్లు సమితిలో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందారు,

ఇంతవరకు యీ జిల్లాలో 10 పంచాయితీ సమితులకు ఎన్నికలు పూర్తి అయ్యాయి. వీటిలో ఇప్పటికి కమ్యూనిస్టులకు, వారిచే బలపరచినవారికీ కలిసి విదు సమితుల్లో మెజారిటీ వచ్చింది. పైన చెప్పినవిగాక, మిగిలిన మూడు సమితులు మిర్యాలగూడెం, పెదవూరె, నకరకల్.

కాంగ్రెసుకు మెజారిటీ వచ్చిన సమితులు: హుజూర్‌నగర్, సూర్యాపేట, నారాయణపురం, చవుటిపల్, భోంగీర్‌లు.

దేవరకొండ సమితిలో నెగ్గిన శ్రీ మండడి రంగారెడ్డికి (స్వతంత్ర), కాంగ్రెసు అభ్యర్థి శ్రీ డి. కృష్ణారెడ్డికంటె 15 ఓట్లు మెజారిటీ వచ్చింది

ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ బి. రామకర్మకు (కమ్యూనిస్టు) 28 ఓట్లు రాగా, వారితో పోటీచేసిన శ్రీ సి. సుబ్బారావు (కాం) కు 23 ఓట్లు వచ్చాయి.

చింతపల్లి సమితి ఎన్నికలో నెగ్గిన శ్రీ కె. నారాయణరెడ్డికి (స్వ), 25 ఓట్లురాగా వారితో పోటీచేసిన శ్రీయుతులు వి. పట్టాభి రామారావు, యాదగిరిరావులకు (ఇద్దరు కాంగ్రెసే) వరుసగా 15 ఓట్లు 6 ఓట్లు వచ్చాయి.

ఈ సమితి ఉపాధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఉప్పల లక్ష్మయ్య దిగ్విజయాన్ని సాధించారు. వారికి 20 ఓట్లు రాగా, వారితో పోటీ చేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె. శంకరయ్యకు ఒకే ఒక్కఓటు వచ్చింది.

నకిరికల్లు సమితి

నల్లగొండ, నవంబరు 9

నల్లగొండజిల్లా నకిరికల్లు పంచాయతీ సమితి అధ్యక్షుడుగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితిసభ్యుడు శ్రీ నంద్యాల శ్రీనివాసరెడ్డిగారు ఎన్నికయ్యారు.

సభ్యుల కో-ఆప్షన్‌లో కాంగ్రెసుకు నాలుగు, కమ్యూనిస్టుపార్టీకి రెండు సీట్లు వచ్చాయి. ఈ పరిస్థితిలో ఈయన అధ్యక్షుడుగా ఎన్నికకాడడం విశేషంగా భావించబడుతున్నది.

ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. పురుషోత్తమరెడ్డిగారు ఎన్నికయ్యారు. (వివి)

ఉరవకొండలో కమ్యూనిస్టులు బలపర్చిన అభ్యర్థి ఎన్నిక

ఉరవకొండ, నవంబరు 8

అనంతపురంజిల్లా ఉరవకొండ పంచాయతీ సమితి అధ్యక్షుడుగా కమ్యూనిస్టుపార్టీచే బలపరచబడిన ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ గుర్రం చిన్న వెంకన్నగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఈయనకు 27 ఓట్లు రాగా, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కడదరబెంచి శివరామిరెడ్డిగారికి 22 ఓట్లు వచ్చినవి.

కమ్యూనిస్టు పార్టీచే బలపరచబడిన శ్రీ లక్ష్మిరెడ్డిగారు ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించుటకోసానికి శాసనసభ్యులు శ్రీయుతులు చిదంబరరెడ్డి, సంద నారాయణప్ప, టి. రామచంద్రారెడ్డి, రాజారాంగార్లు అక్కడేవుండి తీవ్రప్రయత్నం చేశారు. (వి.వి.)

కొలంబో ప్రణాళిక

జోగ్‌జకర్తా, నవంబరు 8

నవంబరు 11 నుండి 14 వరకు ఇక్కడ జరుగనున్న కొలంబో ప్రణాళిక చర్చల్లో 21 ఆసియాదేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు. సమావేశాన్ని ఇండోనీషియా అధ్యక్షుడు సుకర్నో ప్రారంభిస్తారు

ఇందులో అనేక దేశాల విదేశాంగ మంత్రులు పాల్గొంటున్నారు కాబట్టి, ప్రపంచ పరిణామాలను గురించికూడా వారు చర్చించవచ్చునని అభిజ్ఞవర్గాలంటున్నాయి.

ఉత్తర ప్రదేశ్‌లో సంసారసాగరం నిజంగా దుఃఖమా?

ఆగ్రా, నవంబరు 5

ఉత్తరప్రదేశ్‌లో పురుషుల్లో అధికసంఖ్యాకులు కుటుంబ జీవిత సుఖదుఃఖాలు లెరుగరు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం సేకరించిన లెక్కలప్రకారం పురుషుల్లో నూటికి 54 మందికి పెళ్ళిళ్ళు కాలేదట. వీరుగాక, నూటికి 7 గురు పెళ్ళాలకు విడాకులిచ్చి సంసారసాగరంనుండి బయటపడ్డారట. (ఏ. పి. ఎ.)

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానాలు

హైద్రాబాద్, నవంబరు 8

ఇక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం ఈ క్రింది తీర్మానాలను కూడా ఆమోదించింది.

పేకమిటీ. పేకమిటీ రిపోర్టు మొదటి భాగంలో సిఫార్సు చేసిన జీతాల స్కేళ్లను, అలవెన్సులను, స్థానిక సంస్థల ఉద్యోగస్థులకు, హైవేస్ పని వారలకు, వర్కు ఛార్జీడు కార్మికులకు వర్తింపచేయాలనీ, వెనువెంటనే పేకమిటీ రిపోర్టు రెండవ భాగం ప్రకటించాలని తీర్మానించారు.

ప్రభుత్వ కార్మిక విధానము: కార్మికులకు సంబంధించిన అనేక అధికార కమిటీలలో రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న పక్షపాత వైఖరిపట్ల తీవ్రనిరసన తెలియజేశారు.

రాష్ట్రస్థాయిలోను, జిల్లాలస్థాయిలోను ఏర్పరుపబడిన అనేక సలహా సంఘాలలో 36 వేల సభ్యత్వం కలిగివున్నట్లు ప్రభుత్వ అధికారులే తెలియచేసినప్పటికీ ప్రభుత్వం నియమించిన తొమ్మిది కనీస వేతనాల సంఘాలలోను మూడింటిలో మాత్రమే ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌కు, స్థానమిచ్చారు. ఆరింటిలో స్థానమీయబడలేదు. నాలుగువేల సభ్యత్విమేగల జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకుమాత్రం దాని సభ్యత్వం దృష్ట్యా ఇవ్వవలసిన స్థానాలకన్న అధికప్రాతినిధ్యం ఇవ్వబడింది.

ప్రభుత్వం అనుసరిస్తున్న యిటువంటి పక్షపాత విధానం 17 వ త్రైపాక్షిక కార్మిక మహాసభ కేంద్ర కార్మిక సంస్థలు, కార్మిక సంఘాలకు యివ్వవలసిన ప్రాతినిధ్యం విషయంపై చేసిన నిర్ణయాలకు శుద్ధ వ్యతిరేకం. ఈపాక్షికవిధానాన్ని రాష్ట్రప్రభుత్వం మార్చుకోవాలని ఎ. పి. టి. యు. సి. కార్యవర్గం కోరింది.

ఎంత ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం కార్మికుల కోర్కెలను పరిష్కారం చేయడంలో అంతులేని జాప్యం జరుపుతూన్నదనీ, ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక సంబంధాలు విషమిస్తున్నాయనీ, త్రైపాక్షిక నిర్ణయాలను అమలు చేయడంలో కూడా ప్రభుత్వం అశ్రద్ధ కనబరుస్తున్నదనీ ఎ పి టి. యు. సి. కార్యవర్గం తమ తీవ్ర అసంతృప్తిని తెలిపింది.

అలాగే మధ్యవర్తి సంప్రతింపుల ద్వారా పరిష్కారంకాని కార్మిక వివాదాలను అడ్జుడికేషన్‌కు సకాలంలో పంపకపోవడాన్ని, కార్మిక వివాదాల చట్టంలోని ప్రభుత్వ అధికారాలను దుర్వినియోగంచేస్తూ, వివాదాలలోని, కొన్ని సమస్యలనే కార్మిక కోర్టులకు నివేదించడాన్ని కార్యవర్గం నిరసించింది. ఉదాహరణకు ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ తగాదాలో మధ్యవర్తి ప్రయత్నాలు విఫలమై ఎనిమిది నెలలైనా, కార్మికతగాదాల కోర్టుకు ఈసమస్య నివేదింపబడలేదు. ఆంధ్ర సిమెంటు కంపెనీవారి వివాదంలో 30 సమస్యలను పేర్కొంటే, మూడు సమస్యలే కోర్టుకు నివేదింపబడ్డాయి. ప్రభుత్వం ఇటువంటి అన్యాయాలు జరగకుండా కార్మిక వివాదాలు సత్వరము పరిష్కారం కావడంకోసం కార్మిక వివాదాలచట్టప్రకారం తీసుకోవలసిన అన్నిచర్యలూ సకాలంలో తీసుకోవలసిందిగా కార్యవర్గం కోరింది.

చైనాకు భారత ప్రభుత్వం జవాబు

(1 వ పేజీ తరువాయి)

మధ్య స్నేహసంబంధాలుండడం యీ రెండు దేశాలకేగాక ఆసియాకు, ప్రపంచానికికూడా చాల అవసరమని తెలిపారు. ఇందుకోసమే ఇంతకాలంగా భారతదేశం కృషిచేసిందనీ, కాని తన ఆశలన్నీ నిరాశలైనందుకు, ఇంతకాలంగా యీరెండు దేశాలకుమధ్య నెలకొన్న స్నేహ సంబంధాలలో విచ్ఛిత్తి కలిగించే పరిస్థితి ఏర్పడినందుకు విచారం తెలియజేశారు

అంతేగాక పంచశీల సూత్రాలను, బాండుంగ్ మహాసభ ప్రకటనను చైనా ప్రభుత్వం త్రోసిపుచ్చడం మరీ విచారం కలిగిస్తోందన్నారు.

శాంతియుత పద్ధతులద్వారా సమస్యలను పరిష్కరించుకోడానికి ప్రపంచమంతా ముందుకుపోతున్న ఈ సమయంలో, ప్రపంచంలోని మహా రాజ్యాలైన సోవియట్, అమెరికా ప్రభుత్వాలు రెండూ ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతమొందించడానికైతరుశాయశక్తులా కృషి చేస్తున్న సమయంలో, భారత సరిహద్దుల్లోయిప్పుడు యీ హింసాపూరిత చర్యలు జరిపి, దురాక్రమణ సాగించడం మరీ ప్రత్యేకంగా విచారం కలిగిస్తోందని తెలిపారు.

భారత-చైనా సరిహద్దు వివాదంపై కేంద్ర కార్యవర్గం చేసిన తీర్మానాన్ని జాతీయసమితి ఆ తీర్మానాన్ని ఆమోదించిన తరువాతనే పత్రికలకు విడుదల చేస్తారు. అయితే ఆ తీర్మానంలో మాక్ మహాన్ రేఖను భారత - చైనా దేశాలమధ్య సహజమైన సరిహద్దుగా పరిగణించినట్లు స్పష్టంచేశారని తెలుస్తోంది.

ఇంక లడక్ ప్రాంతం విషయంలో ఇప్పుడు ఎవరి పరిపాలనలో ఏయే భాగాలు వాస్తవంగా ఉన్నాయో పరిగణనలోకి అనుకొని రెండు ప్రభుత్వాల ప్రతినిధులు సమావేశమై ఉభయులకూ అంగీకార యోగ్యమైన సరిహద్దు రేఖను నిర్ణయించుకోవడానికి ప్రయత్నించాలని ఆ తీర్మానంలో కోరినట్లు తెలుస్తోంది.

లడక్ ప్రాంతంలో జనం నివసించడం లేనందున అక్కడ పరిస్థితి గందరగోళంగా వున్నదనీ, అందువలన దీనిపై తన నిశ్చితాభిప్రాయాన్ని కమ్యూనిస్టుపార్టీ తన తీర్మానంలో వెలిబుచ్చలేదని తెలుస్తోంది.

భారత-చైనాసరిహద్దులో ఘర్షణలు జరిగినప్పటికీ భారతప్రభుత్వం ఎప్పటివలెనే శాంతియుతమైన తిటస్థ విదేశాంగ విధానాన్నే అనుసరించగలదని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించినందుకు తీర్మానంలో హర్షం వెలిబుచ్చుతూ, భారతదేశ సమగ్రస్వయాపాన్ని కాపాడటంలో ప్రభుత్వానికి అన్ని విధాలా కమ్యూనిస్టుపార్టీ అండగా నిలబడగలదని తెలియజేసినట్లుకూడా తెలుస్తోంది.

సరిహద్దు వివాదాన్ని త్వరగా పరిష్కరించుకునేందుకు సాధ్యమైనంత త్వరలో నెహ్రూ-చౌఎన్‌లైలు కలుసుకోవాలని తీర్మానంలో ముఖ్యంగా కోరినట్లు తెలుస్తోంది.

నైలునదీ జలాలు

పంపిణీ విషయమై ఈజిప్ట్-సూడాన్‌లమధ్య ఒప్పందం

కైరో, నవంబరు 8

ఈజిప్ట్-సూడానులమధ్య నైలునదీ జలాల పంపిణీ విషయమై నేడు ఒప్పందం కుదిరింది.

దీనితో ఉభయ దేశాల మధ్య రెండుసంవత్సరాలుగా వున్న వివాదం సమసిపోతుంది. వర్తకం, సుంకాలకు సంబంధించి కూడా ఉభయ ప్రభుత్వాలూ మరో ఒప్పందం కుదుర్చుకున్నాయి.

అస్వాన్ డాం నిర్మాణమయిన తరువాత, నైలునదీ జాలల్లో 1850 కోట్ల క్యూబిక్ మీటర్ల నీరు సూడాన్‌కు, 5550 కోట్ల క్యూబిక్ మీటర్లు నీరు ఈజిప్ట్‌కు వస్తుంది

ఈ డాం నిర్మాణంవల్ల సూడాన్‌లో కొంత భూమి నీటిమునుగుతుంది. దీనికి నష్టపరిహారంగా ఈజిప్ట్ సూడాన్‌కు కోటి 50 లక్షల పౌనులు చెల్లిస్తుంది. డాంనిర్మాణం వచ్చేనెలలో ప్రారంభమవుతుంది.

నైలునదీ జలాలపై తమకూ హక్కున్నదని అంటున్న రాష్ట్రాల విషయంలో ఈజిప్ట్ సూడాన్ దేశాలు ఒకే వైఖరి అవలంబించాలని కూడ ఈ ఒడంబడికలో పేర్కొన్నారు.

నైలునది నీటిలో భాగం కోరుతున్న దేశాలు కెన్యా, ఉగాండా, టెన్‌గాన్యికా, ఇథియోపియా, బెల్జియం

లండన్‌లో పాటిల్

లండన్, నవంబరు 8

భారత వ్యవసాయ, ఆహారశాఖ మంత్రి శ్రీ పాటిల్ పారిస్‌నుండి నేడిక్కడికి విమానంలో వచ్చారు. ఈయన యిక్కడ బ్రిటిష్ ప్రభుత్వ అతిథిగా మూడు రోజులుంటారు

నెల్లూరులో ఎ. పి. టి. యు. సి కౌన్సిల్ సమావేశం

హైద్రాబాద్, నవంబరు 8

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ సమావేశం డిసెంబరు 25, 26, 27 తేదీలలో నెల్లూరులో జరుపుటకు కార్యవర్గంవారు నిర్ణయించారు. గుంటూరు మహాసభ అనంతరం జరిగే ఈ జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మీరాన్ కర్ ప్రారంభిస్తారు శ్రీ ఎస్. ఏ. డాంగే, శ్రీమతి పార్వతీ కృష్ణన్ గార్లు కూడా రానున్నారు. (వి. వి.)

Jhansi Engine Driver wins Rs. 80,000

THE 18th SIKKIM RAFFLE WAS DRAWN ON 24-10-59 BY THE MAHARAJA OF SIKKIM
In the presence of the Indian Political Officer, The Dawan, and the Chief Justice of Sikkim.
NEXT EVENT (Guaranteed Prizes)

CLOSING 8—12—59 | సిక్కిం లాటరీ | DRAWING 21—12—59

మొదటి బహుమతి రు 80,000 2 వ బహుమతి రు 22,000 3 వ బహుమతి రు 12,000
ఇవిగాక రు. 5,000 లు అగాయతు రు 20 లు వరకు 784 ప్రయోజనాలు విలువ
టిక్కెట్టు ఖరీదు రు 1-15 8 టిక్కెట్టులు రు 5-15 18 టిక్కెట్టులు రు 12-25.

Prepaid Ticket Books with Corresponding Forms will be Supplied to Sellers on Advance Payment.

SANNIDHANAM VENKATESWARLU,
Kaleswara Rao Road, VIJAYAWADA—2—(A P)

Arvind
QUALITY FABRICS
షర్టింగులు
పాప్లిన్లు
కోటింగులు
మల్టీకలర్ ప్రింట్సు
బుర్తాన్
SANFORIZED
REGISTERED TRADE MARK of GLUETT PEABODY & CO. INC. U.S.A.
అరవింద్ మిల్స్ లిమిటెడ్
అహమ్మదాబాదు
REGISTRED USER OF THE TRADE MARK 'SANFORIZED'

పరంపరాగత
లావణ్యమును
మీ చర్మమునకు
ఒనగూర్చండి

ఓ.కే చందన సబ్బు

బారతీయ టాయిలెట్ సోప్పులలో సాటిలేని మేటి
ది ఈస్ట్ ఇండియా కెమికల్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మదరాసు-1

ఉచితము
ఓ.కే పరిచయంకొరకు ఒకసారి ప్రదానం

సంపాదకవర్గం మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, విజయవాడ-2.